స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 140 :: హైదరాబాద్, మంగళవారము 30 - 5 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101170

ఆదిలాబాద్ జిల్లాపరిషత్ చైర్‌మెన్‌గా పల్సీకర్ ఎన్నిక

ఆదిలాబాద్, మే 29

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షునిగా గంగారావు పల్సీకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిపోడు.

ఈతని పేరును గోపిడి గంగారెడ్డి ఎం. ఎల్. ఎ. మరియు వెంకట రమణ సమితి అధ్యక్షులు ప్రతిపాదించారు. విఠల్ రావు మరియు ఆరిఫ్ ఖాన్ ఎంఎల్.సి. బలపరచారు. ఈఎన్నికను అదిలాబాద్ కలక్టర్ గులామ్ దస్తగిర్ ఖురేషి నిర్వహించారు.

మిల్లువస్త్రం ఉత్పత్తి లక్ష్యం

8 వ ప్రణాళికలో పెంచనుండటం చేనేతకార్మికులకు నష్టకరం

హైదరాబాద్, మే 29

మూడవ ప్రణాళికా కాలంలో 65 వందల మిలియన్ గజాల నుండి 80 వందల మిలియన్ గజాల మేరకు మిల్లువస్త్రాన్ని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని నిర్ణయించడం నిరుద్యోగంతోను చాలీచాలని ఉద్యోగంతోను బాధపడుతున్న చేనేత కార్మికులకు మరింత నష్టాన్ని కలిగించగలదని ఆంధ్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు ఐ. వీరభద్రరావు కార్యదర్శి ప్రగడకోటయ్య ఎం.ఎల్.ఎ. మరియు డి.రమాకాంతరావు ఎం.ఎల్.సి. ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక

"ఇంకెన్నాళ్లో పోర్చుగీసువలస తత్వం సాగదు"

అంగోలాలో మారణహోమాన్ని తీవ్రంగా నిరసిస్తూ శ్రీ నెహ్రూ ప్రసంగం

దుర్గాపూర్, మే 29

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ యీ ఉదయం సమావేశమై కొద్ది చర్చల అనంతరం అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానాన్ని, దేశ జాతీయ సమగ్రతను పరిరక్షించుకోడానికి ప్రజలుప్రభుత్వమూ కృతనిశ్చయులై ఉన్నారని పేర్కొంటూ మరో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది,

పిమ్మట సాయంత్రం సమావేశం కావడానికి ఎ. ఐ. సి. సి. సమావేశం బాయిదా పడింది.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రపంచశాంతికి నిరాయుధీకరణకు దారితీయగల మార్గం భారత ప్రభుత్వము అనుసరిస్తున్న కూటమి వ్యతిరేక విధానమేనని వక్కాణించారు. ఏదో పక్షాన్ని బలపరిచినందువల్ల తాత్కాలిక లాభమేదైనా కనిపించినప్పటికీ అది శాశ్వత ఫలితాన్ని ఇవ్వజాలదని మనకిష్టం ఉన్నా లేకున్నా శాంతి ప్రయోజకమైన కూటమి వ్యతిరేక విధానానికి మనం కట్టుబడి ఉండాలని ఆయన హెచ్చరించారు. అంగోలాను గురించి ప్రస్తావించి శ్రీ సుబ్రహ్మణ్యం వలస రాజ్యతత్వంపట్ల, అగ్ర రాజ్యాలు ఏ దృక్పథం కలిగి ఉన్నప్పటికీ పోర్చుగల్ ఇంకెన్నాళ్లో తన వలసల్ని అంటి పెట్టుకుపోజాలదని ప్రకటించాడు. గోవాను విముక్తపరచడం సులభమే గాని ఇండియా సైనికచర్యకు పూనుకోదలచలేదని అటువంటి విధానానికి ఇండియా వ్యతిరేకం కావడమే కారణమని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. తెనీవా సమావేశం లావోస్‌లో శాంతిని సాధించగలదని ఆశిస్తూ ఆయన కాంగోలో పార్లమెంటు పునరుద్ధరణ జరగాలనీ ఆల్జీరియా విభజింపబడరాదనీ అభిప్రాయాలు వెల్లడించారు.

ఈ అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని శ్రీ నెహ్రూ తీవ్రంగా కలిపించుకొని అంగోలాలో పోర్చుగీసు దమనకాండను తీవ్రంగా నిరసించారు. పోర్చుగీసు వలస రాజ్యతత్వాన్ని కొన్ని అగ్రరాజ్యాలు బలపరుస్తూ అంగోలాలో రక్తపాతానికి కారణమౌతున్నందుకాయన విచారం వ్యక్తపరిచారు, అంగోలావిముక్తమై సాయపడాలనే వారిలో ఇండియా ఒకటి అని శ్రీ నెహ్రూ ప్రకటించారు. అంగోలా సమస్యపట్లనాటో రాజ్యాల వైఖరిని బట్టి ఆఫ్రికా ఆసియా రాజ్యాలు నాటో రాజ్యాల అంతర్యాన్ని పరీక్షించగలవని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. అంగోలాలో సాగుతున్న మానవ మారణ హోమం మానవ సహనాన్ని రాజకీయ సహనాన్ని కూడా దాటిపోయిందని ఇంకా సహనం చూపితే అక్కడి పరిస్థితి మరింత ఘోరమైపోగలదని నెహ్రూ అన్నారు.

(వివర పేజీ చూడుడు)

కృశ్చేవ్-కెన్నడీలకు సిహనౌక్ విజ్ఞప్తి

అయినా "వాళ్ళు" లెక్కచేస్తారా అని నిరాశకూడా

నీస్ (ఫ్రాన్స్), మే 29

లావోస్‌లో యుద్ధవిరమణ ఖచ్చితంగా అమలుజరిగేట్లుగా ఆదేశాలివ్వవలసిందనీ శ్రద్ధ తీసుకోవలసిందనీ రష్యా ప్రధాని కృశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు కెన్నడీలకు కాంబోడియా అధిపతి ప్రిన్స్‌నరోదం సిహనౌక్ నిన్న ఒక విజ్ఞప్తిచేశాడు.

ఇరువురికీ టెలిగ్రాంలు పంపిన తరువాత మాట్లాడుతూ సిహనౌక్ "వామాటలు వారు వినరు, వారుతమ విద్వేషాల్ని సాధించుకుంటూనే ఉంటారు" అని నిరాశను వ్యక్తపరిచాడు.

లావోస్ పరిస్థితిపై చర్చలకు తాము ఆహ్వానించగా వచ్చినలావోస్ దక్షిణ పక్ష ప్రధాని ప్రిన్స్‌లోవోంతో చర్చల అనంతరము తన విజ్ఞప్తిని కృశ్చేవ్, కెన్నడీలకు ప్రిన్స్‌నరోదం సిహనౌక్ పంపాడు.

ఈచర్చలకు రావలసిందిగా ప్రిన్స్ నరోదం జెనీవా సహాధ్యక్ష రాజ్యాలను కూడా ఆహ్వానించాడు.

ప్రపంచ సాహిత్య సర్వస్వం

మాస్కో, మే 29

ప్రాచీన కాలంనుండి నేటివరకూ అన్ని దేశాల సాహిత్య పరిణామాల గురించి 15000 వ్యాసాలు, మాస్కోలో యీ ఏడాది వెలువడనున్న "సాహిత్య సర్వస్వం" లోవుంటాయి.

6 సంపుటాలుగా వెలువడే యీ "సాహిత్య సర్వస్వం"లో రచయితలూ, కవులూ, నాటకకర్తల జీవిత చరిత్రలూ, వివిధ దేశాల సాహిత్య సమీక్షలూ, వివిధ సాహిత్య పోకడలగూర్చి విమర్శనాధోరణుల గూర్చి వ్యాసాలూ వుంటాయి.

ప్రపంచములో సాహిత్యం కలిగిన భాషలన్నిటి గురించీ, ప్రఖ్యాతభాషాతత్వశాస్త్రజ్ఞుల గురించీ సమాచారం ఇందులో ఇవ్వబడుతుంది.

శ్రీ గిరిపట్ల కోఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది సానుభూతి

హైదరాబాదు. మే 29

బోధన్ పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సభాధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరిపట్ల ఎస్. ఎస్.ఎఫ్ కోఆపరేటివ్ స్టోర్సు సిబ్బంది సానుభూతి తెలియజేసింది. శ్రీగిరి బోధన్ పంచదార ఫ్యాక్టరీముందు కార్మికులకోర్కెలను సాధించునిమిత్తం గత 8 రోజుల నుండి నిరాహారదీక్ష వహించారు.

మచిలీపట్టణానికి కాంగ్రెస్ అధ్యక్షుల రాక

హైద్రాబాద్, మే 29

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి జూన్ 8వ తేదీన మచిలీపట్టణం రానున్నారు. వీరికి స్వాగతం చెప్పడానికి ఘనమైన ఏర్పాట్లు చేయబడుతున్నవి.

ఎ. ఐ. సి. సి. చే జింజర్ గ్రూపు తీర్మాన ఆమోదం

దుర్గాపూర్, మే 29

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ రెండు రోజుల సభలు నేటి సాయంత్రం 6-15 నిముషాలకు ముగిసినవి. వచ్చే జనరల్ ఎన్నికలకై కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు కొన్ని నియమ నిబంధనల ప్రతిపాదించే జింజర్ గ్రూపు అనధికార తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ నేడు ఆమోదించింది.

ఎనమిది అంశాలతో కూడుకున్న ఈతీర్మానాన్ని కేంద్ర ప్లానింగ్ ఉపమంత్రి శ్యామ్‌నందన్ మిశ్రా ప్రతిపాదించగా అత్యధిక మెజారిటీతో ఆమోదింపబడినవి. దీనికి రెండు ఓట్లు మాత్రం వ్యతిరేకంగా వచ్చినవి. ఈ తీర్మానంపై కొద్దిసేపుజరిగిన చర్చలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడు లాల్ బహద్దుర్ శాస్త్రి పాల్గొంటూ ఈతీర్మానంలోని అంశాల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈవరకే అంగీకరించినదని కేంద్ర ఎన్నికల కమిటీవారిని అనుసరిస్తూ ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ ఆశయమైన సోషలిస్టు సమాజ స్థాపనకు ఎన్నికలకు నిలబడే అభ్యర్థి పనిచేసేవాడై ఉండాలని కాంగ్రెస్ ప్రాతిపదిక విధానాలు సూత్రాలపై అభ్యర్థి అభిప్రాయాల గ్రహించడానికి ఒక ప్రశ్నావళిని సిద్ధం చేసి సమాధానాల రాబట్టాలని యీ తీర్మానంలో కలదు. అభ్యర్థులు వస్తుతః శాసనసభ్యులయ్యే పక్షములో వారి పూర్వ రికార్డును పరిశీలించాలని సూచింపబడింది.

మాస్కోలోని లుముంబా విశ్వవిద్యాలయం

న్యూఢిల్లీ, మే 29

మాస్కోలోని పాట్రిస్ లుముంబా స్నేహ విశ్వవిద్యాలయంలో భారతదేశానికి ఇవ్వచూపబడిన ముప్పది స్థానాలకై 50 మంది విద్యార్థుల ప్యానల్‌ను భారత ప్రభుత్వం సెలక్టు చేసింది.

ప్రతి పరిశ్రమకు కనీస వేతన సంఘ ముండాలి

రాష్ట్ర కార్మికమంత్రి సలహా

నిజామాబాదు, మే 29

రాష్ట్ర కార్మికశాఖమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి యీ రోజున యిక్కడ మోటారు కార్మికుల సంఘ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. దీనికిముందు ఆయన బీడి మజ్దూర్ సంఘ వార్షికసభకు హాజరై అక్కడచేసిన ప్రసంగంలో కార్మికులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుందని ప్రతి పరిశ్రమకు కనీస వేతననిర్ణయ సంఘం వుండటం అవసరమని ఆ సంఘం చేసిన సిఫార్సులను ఆ పరిశ్రమ యజమానులు మన్నించగలరని ప్రభుత్వం కూడ కార్మికులకు కార్మికుల శ్రేయస్సుకై కృషిచేయగలదని చెప్పారు. ప్రభుత్వపరంగా యిటు రైతులకు అటు ప్రజలకు లభించే సహాయసహకారములను గురించి వివరించి దేశంలో కులమతవ్యత్యాసాలకు తావులేదని అందరూ సమానులే నన్నారాయన. కార్మికమంత్రి ప్రసంగానికి ముందు శ్రీ రాజారాం కార్మిక మంత్రికి సభికులకు స్వాగతం చెప్పిన తర్వాత మజ్దూర్ సంఘ అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి కార్మికులు యెదుర్కొంటున్న సమస్యలను, పరిస్థితులను వివరించి యివి పరిష్కారం కావడానికి చేయూత యివ్వవలసిందని కార్మికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. సభకు 4 వేల మంది కార్మికులు హాజరైనారు.

నదీజలాల వివాదం

అఖిలపక్ష సమావేశంపై

వి. బి. రాజు అభిప్రాయం

దుర్గాపూర్, మే 29

కృష్ణా గోదావరి జలాల వివాదముపై గుల్జారీ కమిషన్ నియామకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యతిరేకించడము లేదని ఈ మధ్య విజయవాడలో ఈ నదీజలాల వివాదముపై జరిగిన అఖిలపక్ష సమావేశములో కాంగ్రెస్ సహకరించడము లేదని ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేడు ఇక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రచారానికి వార్తా పత్రికలు

సబ్‌కమిటీ వేయబడగలదని

శ్రీ సంజీవరెడ్డి

దుర్గాపూర్, మే 29

కాంగ్రెస్ ఆశయాల ప్రచారానికి వార్తా పత్రికల స్థాపించే సమస్యను పరిశీలించేందుకు తాము త్వరలో ఒక ఉపసంఘాన్ని వేయబోతున్నటుల నేడు ఐ. పి. సి. సి. సమావేశములో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

జగన్నాథ్ పహాడియా ఎం. పి. (రాజస్థాన్) కాంగ్రెస్ ఆశయాల ప్రచారానికి హిందీలోను ఇంగ్లీషులోను రెండు పత్రికల పెట్టాలని ఒక అనధికార తీర్మానము ద్వారా చేసిన సూచనపై మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షులు పై విధంగా తెలిపారు.

షిల్లాంగ్‌కు హోం మంత్రిశాస్త్రిప్రయాణం

ఐదురోజులపాటు అస్సాంలో మకాం

దుర్గాపూర్, మే 29

భాషాసమస్యపై ఒక సంవత్సరంవరకు యథాస్థితి పరిపోషించాలన్న ప్రధాని నెహ్రూ ఫార్ములాను అస్సాం ప్రజలు జాగ్రత్తగా పరిశీలించాలని తాము ఆశిస్తున్నటుల కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి తెలిపారు.

వీరు రేపు గౌహతిమీదుగా షిల్లాంగుకు బయలుదేరుతున్నారు. వీరు కాచార్ గూడా వెళ్లగలరు.

పత్రికా ప్రతినిధులు వేసిన ఒక ప్రశ్నకుసమాధానమిస్తూ కేంద్రహోంమంత్రి శాస్త్రి శ్రీ నెహ్రూ ఫార్ములాను అంగీకరించవలసింది అస్సాం ప్రజలేననిదానిని వారు ఆమోదిస్తే అస్సాంలో ప్రశాంతత నెలకొనగలదని అన్నారు.

శ్రీ శాస్త్రి వెంట ఇద్దరు అస్సామంత్రులు గూడా రేపు వెళుతున్నారు.

శ్రీ శాస్త్రి అస్సాంలో ఐదురోజులుంటారు. అస్సాం కాంగ్రెస్ నాయకులు మంత్రులు కొండజిల్లాల నాయకులతో సంప్రదిస్తారు. రేపు షిల్లాంగ్‌లో గడిపి ఎల్లుండి సిల్చార్ వెళ్ళుతారు. గౌహతికి జూన్ 2 వ తేదీన తిరిగి రాగలరు. అక్కడ జూన్ 9 న జరిగు అస్సాం పి. సి. సి. కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.

నెహ్రూ- మాక్మిలన్ లేఖలు

కాంగో సమస్యపై కొన్ని అనుమానాల పరిష్కారం

లండన్, మే 29

కాంగో సమస్యపై బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు, భారత ప్రధాని శ్రీ నెహ్రూకు మధ్య లేఖలు నడిచినట్లు యిక్కడ అభిజ్ఞులు తెలుపుతున్నారు లియోపాల్డువిల్ లోనికొందరు బ్రిటిష్ రాజకీయ వేత్తలు సమితి ప్రత్యేక ప్రతినిధిగా వైదొలుగుతున్న శ్రీ రాజేశ్వరదయాల్‌పై వ్యతిరేకప్రచారాన్ని సాగిస్తున్నట్లు శ్రీ నెహ్రూ తనలేఖలో మాక్మిలన్‌కు వ్రాశారట. సమితిద్వారా భారతీయులు చేస్తున్న సేవకు వ్యతిరేకంగా ప్రవర్తించాలని బ్రిటన్‌కు అభిప్రాయమేమి లేదని మాక్మిలన్ తిరుగు లేఖ వ్రాశాడట. కాంగోపట్ల ఇండియా విధానాన్ని బ్రిటన్ ఆమోదించడం లేదన్న అనుమానాన్నికూడా తొలగిస్తూ మాక్మిలన్ తనలేఖలో పేర్కొన్నాడట.

(నేషన్)

కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్ర పర్యటన

జూన్ 4 నుండి 20 వరకు

దుర్గాపూర్, మే 29

జూన్ 4 నుండి 20 వరకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను వర్యటిస్తారు. జూన్ 20వ తేదీన హైదరాబాదుకు సమీపంలో గల భువనగిరిలో రాజకీయ మహాసభకు వీరు ప్రారంభోత్సవం చేస్తారు. జూన్ 21న పంచాయత్ మహాసభలో ధేబర్ ప్రసంగిస్తారు.

సమాజాభివృద్ధి బ్లాకులలో మహిళలు, శిశువుల కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆదేశం

న్యూఢిల్లీ, మే 29

ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులోను మహిళలు శిశువుల నిమిత్తం ఒక కనీస కార్యక్రమాన్ని అమలు జరపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ వారు సూచించారు.

స్థానిక పరిస్థితుల్నిబట్టి యీ కార్యక్రమ స్వరూపాన్ని నిర్ణయించవలసి వుంటుంది. ఈ క్రింది వాటిలో ఒక మూడు, నాలుగు అంశాలపై ప్రతి బ్లాకుదృష్టిని లగ్నం చేయవలసి ఉంటుంది: శరీర పోషణ, కుటుంబ నియంత్రణ, అక్షరాస్యత, సామాజిక విద్య, బళ్లలో పిల్లలను చేర్పడం, గృహోలంకరణం, వినోద కార్యక్రమాలు తేనెటీగలు, కోళ్ల పెంపకం వంటి కార్యకలాపాల ద్వారా ఆర్థిక స్థితిగతుల అభివృద్ధి ఒక్కొక్క గ్రామీణ కార్యకర్త పనిచేసే 10గ్రామాల ప్రాంతంలో కనీసం ఒక మహిళా మండలిని ఏర్పాటు చేయాలనీ ఒక నిర్ణీత కాలంలోగా దీనిని ఏర్పాటు చేసి మహిళా కార్యకర్తలు దానిని నిర్వహించేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగింది.

బ్లాకు అభివృద్ధి సంఘం లేదా పంచాయతీసమితి తాలూకు ఉపసంఘం ద్వారా బ్లాకు అధికారులు ఈ కనీస కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈ సంఘంలో మహిళా సభ్యులు అధిక సంఖ్యాకంగా ఉండాలి. బ్లాకులో ప్రత్యేకం మహిళల శిశువుల కార్యక్రమాలను నిర్వహించడం కోసమే ఇది ఏర్పాటు కావాలి.

మహిళా కేంద్రాలు, మండలుల స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటుచేయడం కోసం యీ ఉపసంఘాలు ప్రత్యేకించి కృషిచేయాలి.

ప్రథమదశ బ్లాకుకు రు. 40,000 కేటాయింపు, రెండవదశ బ్లాకుకు రు. 20,000 కేటాయింపు, ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం, వ్యవసాయోత్పత్తివంటి ఆయా అభివృద్ధి డిపార్టుమెంటుల తాలూకు ఇతర పద్దుల సొమ్ముఅఖిలభారత ఖాదీగ్రామోద్యోగమండలి, అఖిల భారత చేతివృత్తుల మండలి మొదలయినవి ఇలాటి కార్యక్రమాలకు కేటాయించేసొమ్ములోంచి ఈ మహిళా శిశుసంక్షేమానికి సంబంధించిన కనీస కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది.

కర్నూలు నుండి మహబూబ్ నగర్ జిల్లాకు బస్సులు

జూన్ 1 నుండి గద్వాల, ఆలంపురం, అయిజలకు రూట్ల ప్రారంభం

హైద్రాబాద్, మే 29

కర్నూలు- మహబూబ్‌నగర్ జిల్లాలమధ్య బస్సుల్ని నడిపే నిమిత్తం ఆర్.టి.సి. అధికారులు కర్నూలులో ఒకడిపో ఏర్పాటు చేయదలిచారు.

కర్నూలు- ఆలంపురాల్ని కలుపుతూ తుంగభద్రమీద వంతెన నిర్మాణమువల్ల రెండు జిల్లాలమధ్య బస్సు సర్వీసులకు అవకాశం ఏర్పడుతున్నది. జూన్ 1నుండి యీసర్వీసులు ప్రారంభమౌతాయి.

కర్నూలునుండి గద్వాల, ఆలంపురం, మరమంగల్‌లకు, మరమంగల్ నుండి ఆలంపురానికి, గద్వాల నుండి అయిజకు జూన్ 1నుండి బస్సులు నడుస్తాయి. మొదట్లో యీ సర్వీసులకై 7బస్సులు వినియోగమవుతాయి.

కర్నూలు-గద్వాల రూటు దూరం 59.7మైళ్ళు; 80పైసలే చార్జీలన్యాయి వసూలు చేయబడే రేటు రు. 3. ఈ రూటులో మామిళ్ళపాడు, పుళ్ళూరు, ఆలంపూర్ స్టేషన్, కొల్లాపూర్, బంకూరు, కోరిపాడు, పలకుంట్ల, పయిపాడు, జూలకల్లు, వెంకటాపురం, ఫర్దాపూర్, ఉప్పల్, అయిజ, బింగిదొడ్డి, సాసానపల్లి, పదురుగూడెం, నడ్లనపల్లి, బండిపాడు, కురనపల్లి గ్రామాలకు రుగా బస్సులు నడుస్తాయి.

రంగపూర్ వద్ద కృష్ణపై వంతెన పూర్తయితే కర్నూలు- హైద్రాబాదులమధ్య బస్సులునడుపడానికికూడా ఆర్.టి.సి. పూనుకోగలదని తెలుస్తున్నది.

దురాక్రమణకు జవాబు:

మనపవిత్ర సరిహద్దుల రక్షణకు ఆత్మార్పణకైనాసిద్ధమే

భారత సమగ్రతపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ హోంమంత్రి శ్రీ శాస్త్రి ప్రసంగం

దుర్గాపూర్, మే 29

భారతదేశంపై ఎవరు దురాక్రమణ చేసినా జవాబు చెప్పడానికి ప్రజలు, ప్రభుత్వముకూడా కృత నిశ్చయంగా ఉన్నాయనీ మనసరిహద్దులు మనరక్తంతో పవిత్రమయినవనీ వాని రక్షణకయి ఆత్మార్పణకయినా సిద్ధమేననీ నేడు ఎ. ఐ. సి. సి. లో భారత జాతీయ సమగ్రతకు చెందిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు.

భారతదేశం శాంతిని కాంక్షిస్తున్నది. శాంతియుతంగా జీవనాన్ని గడిపి ఆర్థికాభ్యున్నతిని సాధించాలని ప్రయత్నిస్తున్నదని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తెలిపారు.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది.

చైనా, పాకిస్తాన్‌లతో యిటీవలగా భారత ప్రభుత్వం సంబంధాలు ఎలాఉన్నవో ప్రజలదృష్టికి తీసుకురావడానికి యీతీర్మానం ఉద్దేశించబడినట్లు శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. ఇండియా- చైనా పరిహారము వివాదాన్ని ప్రస్తావించి ఆయన ఇండియా వాదాన్ని వివరిస్తూ అధికారులు నివేదికలో ఎంత ఉపపత్తి చూపినప్పటికీ ఇప్పటికీ చైనా విధానం మారకపోవడంపట్ల విచారం వెల్లడించారు. చైనా మెండితనంవల్ల ఫలితం ఏమి కానున్నదో తెలియకున్నారు.

ఐక్యరాజ్యసమితిలో చైనా స్థానం కోసం నిరంతరంగా పోరాడుతూ రష్యా తర్వాత చైనాను బలపరుస్తున్న దేశం ఇండియాయే అయినప్పటికీ చైనాతో స్నేహసంబంధాలుంచుకోదలుస్తున్న దేశం ఇండియాయే; అయినప్పటికీ యీ సౌహార్దాన్ని చైనా దుర్వినియోగం చేసుకొని విశ్వాసఘాతుకంగా ప్రవర్తించవదన్న అభిప్రాయాన్ని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తన ప్రసంగంలో వెల్లడించారు.

పంచశీల సమస్యలపట్ల రష్యా చైనాల ధోరణుల్లో భేదాభిప్రాయాలున్నట్లు ఉభయ దేశాల విదేశాంగమంత్రులుపరస్పరాభిప్రాయాలతో లేదన్నట్లు బుకారెస్టు, మాస్కోలలో జరిగిన కమ్యూనిస్టు సమ్మేళనాలు స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. సహజీవనంపట్ల రష్యా విశ్వాసము పాదుకొల్పుకుంటూ [illegible] పరస్పరాటం హింసాపద్ధతులకు అనుసరించాలని చైనా వాదిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. చైనా సామ్రాజ్య విస్తరణపట్ల గాఢమనుకూలత కలిగి ఉన్నట్లు ఒకప్పుడు ప్రధాని అన్నారు, అది ఇప్పుడు ఋజువవుతున్నదని కేంద్ర హోంమంత్రి పేర్కొన్నారు.

వివర పేజీ చూడుడు.

శ్రీ ఎస్. బి. గిరి ఉపవాసదీక్ష విరమణ

నిజామాబాదు, మే 29

రాష్ట్ర వ్యవసాయ కార్మికశాఖల మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు మజ్దూర్ సభ నాయకుడు శ్రీ ఎస్. బి. గిరిని బోధన్‌లో కలుసుకొని ఉపవాస దీక్షను విరమించవలసిందని చక్కెరమిల్లు కార్మికుల సమస్యలు పరిశీలించబడతాయని హామీ యిచ్చారు. దానిఫలితంగా శ్రీ గిరి తమ దీక్షను విరమించారు. శ్రీ ఎస్. బి. గిరి యీ నెల 25 నుంచి సుగర్ మిల్లు కార్మికులకు, కనీసవేతనాలు యివ్వాలని కోరుతూ నిరాహారదీక్ష పూనియున్న విషయం పాఠకులకు విదితమే.

హిమాయత్ నగర్ ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ బ్లాక్ నం. 89 (ఎ) కు శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మకాం

మీర్ ఫోన్ నం. 28841.

ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రుల ఢిల్లీప్రయాణం

హైద్రాబాదు, మే 29

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఇదే విమానంలో రాష్ట్ర ఆర్థికమంత్రి కె. బ్రహ్మానందరెడ్డికూడా వెళ్లారు.

మూడవ పంచవర్ష ప్రణాళికకు జాతీయాభివృద్ధి మండలియొక్క ఈ సమావేశంలో తుదిరూపు ఇవ్వబడగలదు.

ఢిల్లీలో తర్వాత ముఖ్యమంత్రిని రాష్ట్రపి.డబ్ల్యు.డి.మంత్రిఅల్లూరిసత్యనారాయణరాజు ప్లానింగ్ మంత్రి పి. రంగారెడ్డి కలుసుకోగలరు. వీరు కృష్ణా గోదావరి జలాల్పై సుల్తాన్ కమిషన్ నియామకం వల్ల ఏర్పడిన పరిస్థితిని ప్రధానినెహ్రూ మరియు కేంద్ర ఇరిగేషను విద్యుచ్ఛక్తిమంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహీంతో సంప్రదించగలరు. శ్రీ తైలం, పోచంపాడు ప్రాజెక్టుల పనిని కొనసాగింప నివ్వవలసినదిగా భారతప్రభుత్వాన్ని కోరగలరు.

జాతీయాభివృద్ధి మండలి మామూలు సమావేశం ఈనెల 31 జూన్ 1వ తేదీలందు జరుగుతవి. రేపు ప్లానింగ్ మంత్రి శ్రీ రంగారెడ్డి ఢిల్లీకి బయలుదేరుతున్నారు. మే 31వ తేదీన పి. డబ్ల్యు. డి. మంత్రి అల్లూరి ఢిల్లీకి వెళ్ళగలరు. ఎగువసీలేరు ప్రాజెక్టు విషయమైగూడా రాష్ట్ర మంత్రులు కేంద్రంతో చర్చింపగలరని తెలుస్తున్నది.

వియోల

పరిమళ సుగంధ ద్రవ్యములు

మరియు

ఫుడ్ కలర్స్

ఐస్ క్రీం సిరప్

ఎరేటెడ్ వాటర్ సిరప్స్

కందుకూరి వర్ధంతి సభ

గద్య వాఙ్మయావశ్యకతపై శ్రీ అయ్యదేవరవారి ప్రసంగం

హైద్రాబాద్, మే 29

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో మే 27 వ తేది సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖాధ్యక్షులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన సభజరిగింది. ఆంధ్ర శాసన సభాపతులైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రసంగిస్తూ కందుకూరి సాహిత్యంద్వారా ప్రజలలోనైతన్యం తీసుకు వచ్చారని, ప్రతిదేశంలో గద్య వాఙ్మయమే దేశ ఆర్థిక, రాజకీయ పరిణామాలకు దోహదంచేసి, అభివృద్ధి కలిగించిందని అటువంటి అభివృద్ధికి కందుకూరి గద్య వాఙ్మయంద్వారా తోడు పడ్డారన్నారు. పాశ్చాత్య దేశాలలో గూడ గద్య వాఙ్మయమే ఈ నాడు ప్రాముఖ్యం వహించింది. ఈ దేశములో గూడ ఈనాడు గద్యవాఙ్మయానికే ప్రసిద్ధి కల్గుతోంది. అటువంటి గద్య వాఙ్మయానికి ఒక విధంగా సాహిత్య పిత అయిన కందుకూరికి నివాళులర్పించారు.

గ్రంథాలయాధ్యక్షులు శ్రీ కోటాటి నారాయణరావు మాట్లాడుతూ కందుకూరి విప్లవవాది కంటె ముఖ్యంగా ఆచరణవాది అని, ఆయనకున్న విశ్వాసాలతో ముందుకు పురోగమించి, హైందవ ధర్మ సిద్ధాంతాల ప్రాతిపదికపై ఉత్కృష్టమైన విధానాలు ఆచరణలో పెట్టి ప్రజలలో చైతన్యం కలిగించారని అన్నారు. ప్రత్యేక గద్యవాది కాక, పోయినా పద్యంకూడ వ్రాశారని, అగ్రవర్ణాల సంస్కారం కోసం, వైదిక దృక్పథం పెంపొందించటానికి, స్వదేశ ఉద్యమం ప్రోత్సాహానికి ఆయన కృషిచేశారని ఆయన నుడివారు. శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులు ప్రసంగిస్తూ, కందుకూరిలో ప్రత్యేకమైన పవిత్రత ఉందనీ, అదే ఆయన్ను గొప్ప వ్యక్తిగా చేసిందన్నారు. శ్రీయుతులు ఉపశ్రీ, సురమౌళి, పోరంకి దక్షిణామూర్తి కూడా కందుకూరి సంఘ సంస్కరణలు, చరిత్ర గురించి ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం కందుకూరిని స్మరించడం సవ్యముగా ఉందనీ, పురాతన వ్యక్తుల గొప్పతనం స్మరించడం మనలో చైతన్యం కలిగిస్తుందనీ, కందుకూరి ఘనతకు జోహార్లు అర్పించారు.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పోతుకూచి స్వాగతంచెబుతూ కందుకూరిని గురించి రష్యాలో పరిశోధన జరుగుతున్న ఈ రోజుల్లో, ఆంధ్రులు ఒక్కప్పుడైన స్మరించాలని, ఉద్ఘాటిస్తూ, వందన సమర్పణచేశారు.

అస్సాంలో భాషా సమస్య

పన్నెండు నెలలు ఓపికపట్టనలసినదిగా ప్రధాని సలహా

దుర్గాపూర్, మే 29

పన్నెండు నెలల వరకు అస్సాంలోని ఉభయ వర్గాలు భాషా సమస్యను వెనక్కు నెట్టి యథాస్థితిని పరిపోషించాలని ప్రధాని నెహ్రూ నేడు సూచించారు.

ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ పన్నెండు నెలలలోగా ఏ పక్షంవారు ఎట్టి ఆందోళనను ప్రారంభించ గూడదని అస్సాం ప్రభుత్వం గూడా భాషా సమస్యపై ప్రస్తుత పరిస్థితిని మార్చుటకు ఎట్టి ప్రయత్నం చేయరాదని అన్నారు. ఈ పన్నెండు నెలలలోగా ఉద్రేక రహితంగా ప్రశాంతంగా ఈ సమస్యను చర్చించి పరిష్కారాన్ని సాధించ వచ్చన్నారు. లేనిచో పరిస్థితి ఇంకా విషమించి దేశ ఐక్యతకు నష్టాన్ని కల్గించగలదని తలచారు.

రాజమండ్రిలో టెలిఫోన్ సబ్‌డివిజన్

రాజమండ్రి, మే 29

ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ గత శుక్రవారం ఇక్కడనూతన టెలిఫోన్ సబ్‌డివిజన్‌కు ప్రారంభోత్సవం చేశారు. దీనికి శ్రీ చామర్ల గోపాలరావు ఎం. ఎల్. ఏ అధ్యక్షత వహించారు.

సదాశివపేటకు "నీటిసరఫరా"

హైద్రాబాద్, మే 29

శ్రీ బి. బుచ్చయ్య (కస్వీనరు వాటర్ సప్లయికమిటీ, సదాశివపేట) సదాశివపేట గ్రామమునకు నీటి సరఫరా విషయమై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలిసి వారితో మాట్లాడి ఈవిషయమునకు సంబంధించిన ఒక మెమోరాండంకూడా ముఖ్యమంత్రికి సమర్పించబడినది. శ్రీ అంతయ్య (యం. యల్. ఏ). కూడా ఈ విషయమును ముఖ్యమంత్రితో మాట్లాడిరి.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

30 మే 1961

మంగళ వారము

ఆంధ్రప్రదేశ్‌లో సైనిక విద్య

సైనిక విద్యా రంగములో గూడ ఆంధ్రప్రదేశ్ మిక్కిలి వెనుకపడి యున్నది.

ప్రతి సంవత్సరము సైనికవిద్యాభ్యాసము కొరకు వెళ్ళువారి సంఖ్యను పరిశీలించినచో ఆంధ్రప్రదేశ్‌లో అసంఖ్యాకులు తక్కువగా నుండగలదు. మనదేశములో సైనికవిద్యాప్రాధాన్యతను సక్రమముగా గుర్తించినట్లు కానరాదు. దేశ అవసరాల దృష్ట్యా సైనిక విద్యా వ్యాప్తి మిక్కిలి అవశ్యకమైయున్నది. దేశములో ప్రతియువకుడును సైనికవిద్యను అభ్యసించి యుండుట మిక్కిలి అవసరము. ఇందుకు కావలసిన సదుపాయాలను గూడ చేయవలసి యుండును.

గడచిన కొన్ని సంవత్సరాలలో వివిధ విశ్వవిద్యాలయాలయందు యువకులు ఎన్.సి.సి., ఎ.సి.సి. వ్యవస్థలద్వారా సైనిక శిక్షణ పొందుచున్నారు. ఇట్టి శిక్షణ అవకాశాలు కొద్దిమందికి మాత్రమే లభించుచుండును. కావున యింతకన్న విస్తృతమైన సమగ్రమైన పద్ధతిలో యువకులకు సైనిక శిక్షణ లభించవలసి యుండును. తగినంత మంది బాల్యదశనుండి యౌవన దశలో అడుగుపెట్టుటకు ముందుగానే సైనిక విద్యా సంస్థలలో చేరి, భావి భారత సైనికులుగా సంపూర్ణ శిక్షణ పొందవలసి యుండును. ఆంధ్రప్రదేశ్‌లో బాలకులు, యువకులు యెక్కువమంది యీవైపు తమ దృష్టిని ప్రసరించవలసి యుండును.

పైన మేము పేర్కొనినట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సైనిక విద్యాభ్యాస సదుపాయాలు గూడ బొత్తిగాలేవని చెప్పవచ్చును. ఈమధ్య భారత ప్రభుత్వము క్రొత్తగా కొన్ని సైనిక విద్యాలయాలను యేర్పాటు గావించినది. ఇందులోనొకటి ఆంధ్రప్రదేశ్‌లో యేర్పాటు కావలసి యుండెను. కాని అట్లు జరుగలేదు. ఆంధ్రప్రభుత్వము సైనికవిద్యాలయానికి కావలసిన ప్రదేశము నొకదానిని అన్ని సౌకర్యాలతో పాటు యీయగలనని భారత ప్రభుత్వానికి తెలిపినదని ఒక వార్తను చూచినట్లు మాకు జ్ఞప్తియున్నది. క్రొత్తగాస్థాపితమైన యీ పాఠశాలలలో ఒకటి పంజాబులోను, రెండు రాజస్థాన్ లోను, ఒకటి గుజరాత్ లోను, ఒకటి మహారాష్ట్రములోను యేర్పాటు చేయబడినవి. పంజాబులోని డేరాడూన్‌నందు చాలకాలము నుండి ఒక సువ్యవస్థితమైన సైనిక విద్యాలయము కలదు. మహారాష్ట్రములోగూడ రెండు సైనిక విద్యాలయాలు ఒకటి పూనాలోను, మరొకటి నాసిక్‌లోను చాలకాలమునుండి నిర్వహింపబడుచున్నవి. అదనముగా యీ రెండు ప్రాంతాలలో నూతన సైనిక విద్యాలయాలు రెండు స్థాపితమైనవి.

ఈ సైనిక విద్యాలయాల నిబంధనలు గమనించినప్పుడు యివి యే ప్రాంతములో నెలకొల్పబడినవో ఆ ప్రాంతమునందలి ప్రజలకొరకు నూటికి అరువది సీట్లు కేటాయించినట్లు తెలియుచున్నది. అనగా యీ పాఠశాలలలోని నూటికి నలుబది సీట్లు మాత్రమే సకల భారత దేశానికి లభించగలవని తెలియుచున్నది.

సైనికవిద్యా ప్రాధాన్యమును గమనించి ఆంధ్రప్రదేశ్‌లో తగినచోట ఒక సైనిక విద్యాలయమును నెలకొల్పవలెనని యీ సందర్భమున మేము ప్రభుత్వమునకు సూచించుచున్నాము. అప్పటివరకు ప్రతి సంవత్సరము నుండి కొందరు యీ సైనిక విద్యాలయాలలో శిక్షణ పొందుటకు కావలసిన సదుపాయాలకు, ముఖ్యముగా కొన్ని ఉపకార వేతనాలను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీయవలెనని యీ సందర్భమున మేము సూచించుచున్నాము. విద్యామంత్రిగారు మా యీ సూచనలను సానుభూతితో పరిశీలించి, తగుచర్యను తీసికొనగలరని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్‌లోని బాలకులకు, యువకులకు సైనిక విద్యా ప్రాధాన్యము, సైనిక వృత్తి యొక్క ఆవశ్యకత బాగుగా తెలియునట్లు చేయవలసి యుండును.

కాంగో ఆర్థిక పునరుద్ధరణ

సమితి నిపుణులు సహాయపడుట కంగీకారం

లియోపాల్డువిల్లి, మే 29

కాంగో ఆర్థికంగా కోలుకొనుటకు కాంగో ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం ఐక్యరాజ్య సమితి ఆర్థిక శాస్త్ర ప్రవీణులు కొద్దిరోజుల్లో ఇచటికి రానున్నారని ప్రెసిడెంట్ కసవుబు నిన్న ఒక రేడియో ప్రసంగములో ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితి ప్రవీణులజట్టు ఒక చిన్న కాంగో మంత్రిత్వకమిటీతో పని చేయుచు త్వరలో కొన్నిచర్యలు తీసుకొనుటకు సమితితో ఒక ఒడంబడిక కుదిరిందని ఆయన చెప్పారు.

బి. ఏ. బి. ఎస్సి, బి. కాం 2 వై. డి.సి పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, మే 29

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యాన గత మార్చిలో జరిగిన బి. ఏ. బి. ఎస్సి, బి.కాం రెండేళ్ల డిగ్రీకోర్సు ఫలితాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి:

బి. ఎ

ద్వితీయ తరగతి: 539 61 843 67 74 918 34 45 52 62 65 1018 35 70 87 1297.

తృతీయతరగతి: 532 33 34 37 43 46 49 50 59 66 76 82 85 89 91 99 600 4 9 13 19 23 24 25 27 35 41 45 47 55 56 66 86 724 25 26 27 29 35 38 43 48 54 55 58 60 62 63 67 68 71 72 75 82 83 84 87 88 89 93 96 98 803 10 22 26 33 34 36 37 39 62 63 65 66 69 70 79 81 83 84 85 86 91 92 905 6 8 11 25 31 32 36 41 44 47 48 53 59 63 78 81 82 91 92 1002 15 20 24 32 45 49 60 65 67 69 82 86 92 97 1103 10 22 26 31 36 37 41 47 49 51 52 53 56 57 60 65 66 70 73 87 1201 3 4 7 11 12 13 14 15 17 21 24 28 32 34 39 46 84 85 87 88 89 90 92 96 1306 15 20 22 26 29 30.

కంప్లీటుచేసినవారు: 875 946 49.

1.2 పార్టుల్లో నెగ్గినవారు: 529 42 1244.

పార్టు 1 లో నెగ్గినవారు: 527 30 31 35 63 601 52 53 706 94 97 805 13 19 31 61 77 82 94 99 920 30 67 1011 14 42 80 1121 97 1248 51 59 1340.

పార్టు 2 లో నెగ్గినవారు: 615 59 92 95 712 1005 6 72 1112 1115 1208 1303.

పార్టు 3 లో నెగ్గినవారు: 564 84 616 17 33 42 49 50 51 54 57 75 80 89 808 93 926 27 28 1001 79 1182 1223 1314 41.

బి. ఎస్సి

ప్రథమ: 145 మహ్మద్ మసూదలీ ఖురేషీ.

ద్వితీయ: 7 10 11 15 20 27 38 44 48 67 69 94 106 9 25 28 34 39 43 47 50 91 97 206 11.

తృతీయ: 4 18 22 24 28 29 47 58 68 70 73 76 77 80 93 98 110 22 23 24 29 35 36 38 42 44 46 48 51 52 54 57 58 88 89 90 93 94 98 99 212.

కంప్లీటుచేసినవారు: 153 56.

పార్టు 1 లోప్యాసైనవారు: 12 34 37 41 59 60 85 86 88 161 174 205.

127 నంబరు అభ్యర్థి పార్టు 2 లోనేనెగ్గారు.

బి. కాం

తృతీయ: 240 60 63 70 71 77 85 89 90 91 94 95 96 97 99 300 30 44 56 57 58 76 82 84 88 94 95 96 401 2 9 10 12 49 50 51 52 53 55 56 63 76 85 88 89 90 91 93 94 95 96 99 503.

పార్టు 1 లో నెగ్గినవారు: 235 43 45 302 28 46 47 52 417 22 26 31 32 35 61 65 67 68 69 70 81 82 83.

పార్టు 2 లో నెగ్గినవారు: 284 315 16 413 14 58.

244 నంబరు అభ్యర్థి పార్టు 3 లో నెగ్గారు.

చంబల్‌లోయ గ్రామాల్లో స్త్రీల అమ్మకం

ధోల్పూర్, మే 29

చంబల్ లోయకు చెందిన వివిధ గ్రామాలలోని మార్కెట్లలో ఆడవారిని అమ్మడం, కొనడం లాంటి వ్యాపారం సాగుచున్నదని, యిదియొక్కడి గ్రామాభ్యుదయ కార్యకర్తల కంట పడిందని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో రాజస్థాన్ బ్లాక్ సమాజాభివృద్ధి విస్తరణశాఖాధికారిణి శ్రీమతి సరోజ్ చతుర్వేది మాట్లాడుతూ లోయకు సంబంధించిన దూర ప్రాంతాలందు జరిగే వ్యవహారాలను గురించి తెలుసుకొనుటకు అనువైన సౌకర్యాలు లేవన్నారు.

అక్కడ కొన్ని నిర్జీవగ్రామాలలో వారంరోజులకొకసారుమాత్రమే సంతలలో ఆడవాళ్ళను బహిరంగంగా వేలంవేసి యెక్కువ పాట పెట్టుకొన్నవారికి వాళ్ళను అమ్మటం జరుగుచున్నది. అటక్కడ రోజున 50 మందికైనా ఆడవాళ్ళు విక్రయించబడుతున్నారని వేలంవేయబడే యీఆడవాళ్ళు చుట్టుప్రక్కల రాష్ట్రాలయిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకు సంబంధించిన గ్రామాలనుంచి తీసుకురాబడ్డవారేనని శ్రీమతి సరోజ్ చతుర్వేది పేర్కొన్నారు.

తృతీయ ప్రణాళికకాలంలో ఆ ప్రాంతమందు (చంబల్ లోయ) పాఠశాలలు మొదలైనవి ప్రారంభించిన మీదటఅక్కడపరిస్థితులు మార్పుచెందే అవకాశమున్నదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. (నేషన్)

బ్రిటన్‌లోభారతప్రధాన న్యాయమూర్తి పర్యటన

న్యూఢిల్లీ, మే 29

బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన పర్యటన ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.సి.సిన్హా జూన్ 6వ తేదీన బ్రిటన్‌కు వెళ్తారు. బ్రిటిష్ కౌన్సిల్ సమావేశానికి హాజరవుతారు ప్రముఖుల సభకూ కామన్సు సభకూ వెళ్ళి అక్కడ జరిగే చర్చలను వింటారు. ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జిలకు పర్యటనలతో సహా ఇంకా చాలా కార్యక్రమాలు ఏర్పాటైనవి. ఎడింబరోలో రెండురోజులు గడపాలనుకుంటున్నారు. వారి గౌరవార్థం జూన్ 18వ తేదీన లండన్‌లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ విందునిస్తారు.

తారాసింగ్ అమరణ నిరశనదీక్ష

అమృతసర్, మే 29

కిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు మాస్టర్ తారాసింగ్ ఆగస్టు 15నుండి పంజాబీ సూబాకై అమరణ నిరశన దీక్షను అవలంబించగలనని నిన్న అకాలీదళ్ జనరల్ బాడీ సమావేశంలో ప్రకటించాడు.

దొంగనోట్ల ముద్రణాయంత్రం పట్టుబడి

సూరత్, మే 29

ఇక్కడికి 30 మైళ్ళ దూరానగల ఎనకుండి గ్రామంలో దొంగనోట్ల ముద్రణాయంత్రాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులదాడిని పసికట్టి ఆఇంటిలోనివారు పరారీకావడంతో అరెస్టులేమీ జరుగలేదు.

సహకారబ్యాంక్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం

హైద్రాబాదు, మే 29

హైద్రాబాద్ రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం మే27నజరిగింది 1961-62 సంవత్సరమునకు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షులుగను, శ్రీ ఎస్.వి.డి. సామ్యూల్ ఉపాధ్యక్షులుగను, శ్రీ కె. ఆనంద్‌రావు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ టి.గంగాధర్ సహాయ కార్యదర్శిగను, శ్రీ టి. దేవోత్తమ్ కోశాధికారిగను, మరో ఆరుగురు సభ్యులుగను యీసమావేశంలో ఎన్నుకోబడినారు.

"కొన్నిదోమల్నిచంపిన హంతకుడిని": నెహ్రూ

దుర్గాపూర్, మే 29

మొన్న యిక్కడ అస్సాం భాషా సమస్య ఆధారముగా జరిగిన ప్రదర్శనల్లో కొందరు "హంతకుడు నెహ్రూ వెళ్ళిపోవాలి" అని నినాదాలుచేసిన విషయము ప్రస్తావించి ప్రధాని నెహ్రూ "నేను హత్యలేమీ చేయలేదు – ఏవో కొన్ని దోమల్ని చంపానేమో" అన్నారు (నవ్వులు) అస్సాం సంఘటనలను ఎన్నికల ప్రచారాలకు వాడుకోడము తగదనీ దానివల్ల జాతీయ జీవనానికి ప్రమాదము వాటిల్లుతుందనీ శ్రీ నెహ్రూ నిన్న బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

సమాజాభివృద్ధిబ్లాకుల్లో కనీస పథకాలు

మహిళలకు, పిల్లలకు అమలు పరచాలని సూచన

న్యూఢిల్లీ, మే 29

ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులో మహిళలకు, పిల్లలకు కనీసం ఏవైనా కొన్నిపథకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వము సూచించింది.

స్థానికపరిస్థితులను దృష్టిలోనుంచుకొని పథకాన్ని నిర్ణయించాల్సి యుంటుంది. ఆహారము, కుటుంబనియంత్రణ అక్షరాస్యత, సాంఘికవిద్య, పాఠశాలల్లో పిల్లల నమోదు, స్థానికఅవసరాల ద్వారా గృహముల అలంకరణ, వినోదకార్యక్రమాలు, కోళ్ళపెంపకం, తేనె పరిశ్రమలనుండి ఆర్థికస్థితిని మెరుగుపరచుట అనునంశాలనుండి ప్రతిబ్లాకు మూడు లేక నాల్గు విషయాలపై శ్రద్ధవహించాలి.

10 గ్రామాలతో కూడిన ప్రతి వి ఎల్ డబ్ల్యు. కేంద్రంలో కనీసం ఒక మంచి మహిళామండలి వుండాలని సూచింపబడింది ఇది ఒక నిర్ణీత సమయంలో ప్రారంభింపబడి మహిళా సభ్యులచే నిర్వహింపబడాలి

కనీస పథకము ప్రాథమికంగా పంచాయత్‌సమితి సబ్ కమిటిద్వారా బ్లాక్ అధికారులు లేదా బ్లాక్ డెవలప్‌మెంట్ కమిటీ అమలుపరచాలని కూడా సూచన చేయబడింది.

నల్గొండలో ప్రణాళికా ప్రచార పథకం

నల్గొండ, మే 29

ద్వితీయ ప్రణాళికాకాలంలో నల్గొండజిల్లాలో ప్రణాళికా ప్రచార పథకం విజయవంతంగా నిర్వహింపబడింది.

1958-59లో జిల్లాలో ఒక ప్రచార విభాగంకూడ యేర్పాటుచేయబడింది ప్రాథమిక వాఙ్మయం, నివేదికలు, పత్రికలు, పటములతో కూడిన ఒక జిల్లా సమాచారకేంద్రం జిల్లాకేంద్ర స్థానంలో యేర్పాటుచేయబడింది. విద్యార్థుల్లో ప్రణాళికా మనస్తత్వాన్ని కల్గించునుద్దేశంతో ఒక కళాశాల ప్రణాళికాఫోరమ్ నాగార్జున కళాశాలలో నిర్వహింపబడింది.

జిల్లాకుచెందిన దాదాపు 6.40 లక్షలమంది ప్రణాళికా ప్రచారలాభాన్ని పొందియుంటారని అంచనావేయబడింది. ప్రజలను ప్రణాళికా మనస్తత్వులుగా నొనర్చుటకు యీపథకం మిక్కిలి తోడ్పడిందనవచ్చు.

దక్షిణకొరియా రాజ్యాంగం సస్పెన్షన్

సియోల్, మే 29

దక్షిణకొరియా రాజ్యాంగం కాకాలికంగా సస్పెండు చేయబడిందని అందులో కొన్ని సవరణలు త్వరలో చేయబడుతాయని దక్షిణ కొరియా సైనిక ప్రభుత్వాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ చోయాంగ్ చాంగ్ ప్రకటించాడు.

జాతీయసమైక్యతా సంఘ నివేదిక

8 గంటల చర్చానంతరం ఎ. ఐ. సి. సి. చే ఆమోదం

దుర్గాపూర్, మే 29

ప్రజల అప్రమత్తత, సమర్థవంతమయినపరిపాలనాచర్యలతో దేశమునందలి విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొనుటకు తీసుకోవలసిన చర్యలతోకూడిన జాతీయ సమైక్యతా సంఘ నివేదికను అఖిలభారత కాంగ్రెస్ కమిటి నిన్న ఏకగ్రీవముగా ఆమోదించింది.

8 గంటల చర్చానంతరం గతరాత్రి నివేదికనామోదించుటకుప్రొద్దుపోయేవరకు ఎ. ఐ. సి. సి. సమావేశము జరిగింది. కమ్యూనిస్టుల నెదుర్కొనుటకు గాని, రాజకీయాధికారాన్ని నిల్పుకొనుటకు గాని కాంగ్రెస్ మతపాతిక విప్లవాత్మక పార్టీలతో పొత్తు పెట్టుకోగూడదని కొందరు సభ్యులు సూచించారు.

కచార్ భాషా సమస్యపై పశ్చిమ బెంగాల్ సభ్యులు ఉద్రిక్తతతోకూడిన ఉపన్యాసాలిస్తుండగా చర్చలోసిల్చార్ సమస్యే ప్రముఖ స్థానాన్నాక్రమించినట్లనిపించింది.

మధ్యలో కల్పించుకొన్న ప్రధాని శ్రీ నెహ్రూ మళ్ళీ అసలుచర్చ కొనసాగేట్లు చేశారు. నివేదిక సమస్త దేశ సమైక్యతకు సంబంధించినదని ఆయన చెప్పారు.

ప్రజలు భాషావిషయంలో కలిగియున్న భావాలు తీవ్ర పరిస్థితులకు దారి తీశాయి. వివిధవర్గాల సంకుచిత జాతీయతత్వమును పోనడమటకు అవిరామంగా కృషిచేసినచో యీతీవ్రపరిస్థితులు అంతరిస్తాయి. దేశంలో నిజమైన జాతీయభావాన్ని కలిగించే అవసరముంది. ప్రజలలో కులతత్వము వేళ్ళను తన్నుకొన్నది. దానిని దృఢ నిశ్చయంతో ఎదుర్కోవాలి.

నివేదికను అంగీకారానికై ప్రతిపాదించిన శ్రీ యు. ఎన్. ధేబర్ ఉపన్యసిస్తూ భారత జాతి మనుటకు నివేదికాంశాలను అమలు పరచుట ముఖ్యమని తెలిపారు.

చర్చలో పాల్గొన్న పెక్కురు మతపాతిక పార్టీలను నిషేధించాలని కోరారు కాని ఎవ్వరూ తమ సవరణలను అంగీకరించాలని పట్టుపట్టలేదు.

కమ్యూనిస్టులపై తీవ్రఖండన

భారత జాతీయ సమైక్యతకు ఏలాంటి ప్రాముఖ్యమునీయకవిచ్ఛిన్నకర భావాలతో కూడిన వామపక్షాలను, ముఖ్యముగా కమ్యూనిస్టులను నిన్న ప్రధాని శ్రీ నెహ్రూ తీవ్రముగా విమర్శించారు.

కొన్ని వామపక్షాలు మొన్న యిచట నిర్వహించిన ప్రదర్శనలను ప్రసావిస్తూ యీ ప్రదర్శనలు ప్రజల్లో హింసాత్మక చర్యలను ప్రేరేపిస్తున్నాయని ఏ. ఐ. సి. సి. కి చెపుతూఒకవేళ అతివాదమే అభివృద్ధిఅనుకుంటే యీ పార్టీలు మిక్కిలి అభివృద్ధిరోధకాలు. వెనకబడినవి, సంకుచితత్వాలు గలవని అన్నారు. "వారు కొన్ని గత నినాదాలను పట్టుకొని వాటినేవల్లిస్తూ అతివాదము హింసతో కూడుకొన్నదని భావిస్తున్నారు. ఇది ఒక పిచ్చి ఆలోచన. దేశానికిప్రమాదకరమైంది" అన్నారు శ్రీ నెహ్రూ.

మే 10 న 11 గురి మరణానికి దారితీసిన సిల్చార్ పోలీస్ కాల్పులపై అస్సాం హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాల్జీ మెహరోత్రా విచారణజరుపుతారని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో వెల్లడించారు.

సుప్రీంకోర్టున్యాయమూర్తిచే విచారణ జరిపించాలనికోరుటను ప్రస్తావించి అస్సాంకు చెందని శ్రీ మెహరోత్రా మూడు నాల్గు వారాలలో ప్రధాన న్యాయమూర్తి కాలోచనున్నారు

కనుక వారు కూడ సుప్రీం కోర్టు న్యాయమూర్తికి సమానులని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను యీ విషయాన్ని స్పష్టీకరించదలచినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

కొద్దికాలంక్రితం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి యికపై విచారణాసంఘాలకై సుప్రీంకోర్టు న్యాయమూర్తులను కోరగూడదని కేంద్ర దేశీయాంగమంత్రికి చెప్పారని కూడ నెహ్రూ తెలిపారు.

బి. సి. రాయ్ కారుపై ప్రదర్శకులచే దాడి

గతసాయంత్రం యిచటికి 16మైళ్ళ మేరలో గల రాణిగంజ్‌ను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్‌దర్శించినపుడు కొందరు ప్రదర్శకులు నల్లజండాలను ప్రదర్శిస్తూ కారుపై రాళ్ళను విసిరారు. రాళ్ళు కారుకు తగిలినవి ముఖ్యమంత్రి మాత్రం సురక్షితంగానే యున్నారు.

ఒక వైద్యాలయానికి శంకుస్థాపన చేయుటకు డా॥ రాయ్ రాణిగంజ్‌కు వెళ్ళగా పై ప్రదర్శనలు చేయబడినవి.

నెహ్రూకారుపై దాడివార్త ఖండన

ప్రధాని శ్రీ నెహ్రూ కారుపయి అతివాద పక్షాలకు చెందిన మూడువందల మంది ప్రదర్శకులు దాడి జరిపారను వార్త నిరాధారమయినదని పశ్చిమ బెంగాల్ పి. సి. సి. ఉపాధ్యక్షులు శ్రీ అతుల్యఘోష్ నిన్న తెలిపారు.

ఢిల్లీ హిందూస్తాన్ టైమ్స్ ముఖ పేజీలో ప్రచురితమైన యీ వార్తను ఖండించుటకు శ్రీ ఘోష్ ఎ. ఐ. సి. సి. చర్చల మధ్య కల్పించుకోవలసి వచ్చింది.

ప్రదర్శనలో స్టాల్స్‌వారి నిరసన

ఎ. ఐ. సి. సి. సమావేశ స్థలానికి సమీపమందలి ప్రదర్శనలోని దుకాణదార్లు పెక్కుమంది తగు సౌకర్యాలు కల్గించకపోయినా స్టాల్స్‌కు హెచ్చు కిరాయ వసూలు చేశారని నిరసన తెలుపుతూ నిన్న తమ స్టాల్‌లను మూసియుంచారు.

తినుపదార్థాల నమ్ము స్టాల్‌లలో ధరలు పెంచారు. ఒక యజమానిని ప్రశ్నించగా "మా పెట్టుబడిని ఎలా రాబట్టుకోవాలి" అన్నారు.

పాన్ ధర వాల్లుఅణాలు. సాధారణముగా అమ్మబడే ధరకు ఇదివాలుగు రెట్లు.

మానుకోట సమితిలోని పంచాయతీ అధ్యక్షుల ఎన్నిక

హైకోర్టు స్టే ఉత్తర్వులు

(మావిలేఖరి)

మహబూబాబాద్, మే 29

మానుకోట పంచాయతి సమితికి చెందిన వెన్నారం అనుమనగల్లు, రెడ్డియాల గ్రామపంచాయతీల అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సంయుక్తముగా దాఖల్ చేసిన రిట్ పిటిషన్‌ను యీనెల 18న న్యాయమూర్తి శ్రీ జి. చంద్రశేఖరశాస్త్రి విచారించి మానుకోట పంచాయతీ సమితికి యీముగ్గురి విషయమేకాక మిగిలిన 7 పంచాయతీలనుంచి సభ్యులను ఎన్నుకొనుటకు జరుగవలసిన ఎన్నికలను నిలుపవలసిందని జిల్లా పంచాయతీ అధికారికి ఉత్తర్వు లిచ్చారు.

సమితిలో సభ్యులుగా వుండే పది పంచాయతీల అధ్యక్షుల సభ్యత్వాలను గత ఏప్రిల్ లో రద్దు చేయటము జరిగింది. పరిషత్తు అక్టు ననుసరించి ప్రెసిడెంట్ ముందు ప్రమాణ స్వీకారము చేయనందున వారిపై ఈచర్య తీసుకోబడినది. ఈ 10 మంది లో కోర్టులో రిట్ దాఖలు చేసినవారు కూడ చేరి వున్నారని తెలుస్తున్నది.

నల్లమల అడవుల్లో నూనె విత్తులపరిశీలన

కుటీర, చేతి, సబ్బుల పరిశ్రమల అభివృద్ధి అవకాశం

కర్నూల్, మే 29

ఆంధ్ర, మైసూరు, రీజనల్ ఆర్గనైజరు శ్రీ ఎ. యల్. వి. ప్రసాదరావు రీజనల్ మార్కెటింగు డిపో మేనేజరు శ్రీ డి. వెంకటేశ్వరరావు కర్నూలు వచ్చి శ్రీ గౌరీ శంకర్ చేతిసబ్బుల పరిశ్రమ సహకార సంఘము ప్రసిడెంటు శ్రీ ఐ శంకరయ్యతోను, పరిశ్రమ చీఫ్ ప్రమోటరు జాతీయ ఫ్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ జె. లక్ష్మణసింగ్ శాకూరుతోనుకలిసిజిల్లా వాణిజ్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ దేశికన్‌తోను. సీనియర్ ఇనస్పెక్టరు శ్రీ నంజుండప్పతోను ఆలిండియా ఖాదీ కమీషన్ రీజనల్ ఆర్గనైజరు శ్రీ గౌరీశంకర్ చేతి సబ్బుల పరిశ్రమ సహకార సంఘమువారు కలిసి చేసుకొన్న, నూనె విత్తుల సేకరణ, కమర్షియల్ అండ్ పైలెట్ స్కీమును గురించి సంప్రదించినారు.

ఈ స్కీము అమలుపరచుట వలన, కొంతమంది నిరుద్యోగ సమస్యతీరి, కొండజాతి ప్రజలకు, పనులు కల్పించవచ్చునని, సబ్బుల పరిశ్రమలు అభివృద్ధి చెందగలవని అసిస్టెంటు డైరెక్టరు దేశికన్ తెలిపారు.

శ్రీ ఎ. యల్. వి. ప్రసాదరావు మార్కెటింగ్ డిపో, మేనేజరు శ్రీ డి. వెంకటేశ్వరరావుతోను, శ్రీ జె. లక్ష్మణసింగ్ శాకూరితోను. శ్రీ సైలం, ఆత్మకూరు, నల్లమల అడవుల ఫారెస్టు రేంజీలైన, ఆత్మకూరు, బయల్లూటి, జి. బి. యమ్. రేంజీలను సందర్శించి, అందులో లభ్యముకాగల నూనె విత్తులైన యిప్పకాయ, కానుగకాయ, రత్నజ్యోతి కాయలను పరిశీలించినారు. ఇంకా ఒక వారమునకు కాయలు పక్వమగునని, ఈ కాయల సేకరణ నిమిత్తం 800 వందల గ్రామాలలో యుండు బీద ప్రజలకు కొండజాతి వారైన సుగాలి, చెంచు, ఎరుకల, కోయ మొదలగు వారికి పనులు లభించగలవని తెలిపారు. చేతిసబ

నేటి రాత్రి
భారతాధ్యక్షుని బంగారు పతకము పొందిన చిత్రము!
ఎల్. బి. ఫిల్మ్స్
అనూరాధ
తా: బాలరాజ్‌సహని, అభిభట్టాచార్య, లీలానాయుడు.
మినర్వా- సికింద్రాబాద్. కొత్త ఆర్. సి. ఎ. పరికరములతో పెద్ద స్క్రీన్ ఏర్పాటు గలదు.
ప్రకాశ్- మంగళ్ హాట్
ఆటలు: 6-30, 9-30.
—అన్న పూర్ణా విడుదల.

రెండవ వారము
నేటినుండి గురువారం వరకు
రోజు 2-00 గం॥
ప్రత్యేక మ్యాటినీ
జెమినీ పిక్చర్స్:
బాలనాగమ్మ
కొత్త ప్రింట్ (తెలుగు)
తా: పుష్పవల్లి, కాంచనమాల, సుబ్బారావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

7 వ సంయుక్త వారం!
ఎస్. ముఖర్జీ సమర్పించు:
ఫిల్ మాలయాస్.
హం హిందుస్తానీ
(ఈస్ట్‌మన్ కలర్)
తా: సునిల్‌దత్, ఆషాపారేఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ,
దీపక్ హైద్రాబాద్.
ఆటలు: 6-15, 9-30.
చిత్రకళా పిక్చర్స్ రిలీజ్.
(Trupix)

బాలికలకై పాలిటెక్నిక్

జులైనుండి ఎగ్జిబిషన్ సొసైటీచే నిర్వహణ

హైద్రాబాద్, మే 29

ఈ సంవత్సరం జులై నుండి హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీచే బాలికలకై పాలిటెక్నిక్ నిర్వహించబడగలదు. గడచిన రెండు సంవత్సరాలనుండి యీ సొసైటీ మహిళలకై డిగ్రీ కళాశాల నొకటి నిర్వహిస్తున్నది. బాలికలకై ఏర్పరచబడే యీ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చురల్, డ్రాఫ్ట్సుమాన్‌షిప్, రేడియో ఇంజనీరింగ్ సెక్రటేరియల్ నేర్పబడగలదు. ప్రతికోర్సులో ముప్పదిమంది చేర్చుకోబడుతారు. ట్యూషన్ ఫీజు ఉండదు. పది నెలల పాటు నెలకు ముప్పది రూపాయల చొప్పున స్టయిపెండ్ ఇవ్వబడుతుంది. తర్వాత యీ పాలిటెక్నిక్‌లో ఫార్మొకాలజీ ఇన్‌స్టిట్యూషనల్ మేనేజిమెంట్ కోర్సులు ప్రవేశపెట్టబడుతవి. పాలిటెక్నిక్ యొక్క పెట్టుబడి మరియు సాలీనా ఖర్చులలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరించుటకు అంగీకరించింది. మిగతా నలుబది శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జిబిషన్ సొసైటీ భరించగలదు.

నేడేలాల్ బహద్దర్ శాస్త్రి షిల్లాంగు ప్రయాణం

5 దినాలు అస్సాంలో మకాం

దుర్గాపూర్, మే 29

కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి రేపు సాయంత్రం బయలుదేరి గౌహతి మీదుగా షిల్లాంగుకు వెళ్ళుతారు. ఆయన వెంట ప్రస్తుతం ఎ.ఐ.సి.సి. సెషన్‌కు వచ్చిన యిద్దరు అస్సాం మంత్రులు శ్రీ కె.పి. త్రిపాఠీ, మొయినుల్ హక్ చౌదరీలు కూడా వెళ్తారు.

ఈ ఉదయం కాంగ్రెసు హైకమాండు వారుఇద్దరు అస్సాంమంత్రులతో చాలాసేపు చర్చలు జరిపిన అనంతరం కేంద్ర హోం మంత్రిని అస్సాంకు పంపాలని నిర్ణయించారు.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి 5 దినాలు అస్సాంరాష్ట్రంలో ఉంటారు. ముఖ్యమంత్రి శ్రీ చాలిహోను కాచార్ కాంగ్రెసువారుల ప్రతినిధులతోను ఆయన చర్చలు జరుపుతారు. ఆ ప్రతినిధులు షిల్లాంగుకు రాగలరు.

భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం
నూతనముగా 3,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.
"ఏ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"
కె. ఆసిఫ్ **మొగల్-ఎ-ఆజం**

విజయవంతమైన 43 వ వారం!
ప్యాలెస్ హైద్రాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.
(Bahar) —జెమినీ విడుదల

11 వ సంయుక్త వారం!
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
తా: మీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయలాల్, మినో ముంతాజ్.
బసంత్- హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)
(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, మే 31

416.4 మి (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: 7-00 క్లైతెవా, 7-15 ఆర్. రాధ. ఆర్. నాగలక్ష్మి 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ, రాగ్ దేశ్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి కిలే) 1-00 మహిళా సమాజం 1-30 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్ 1-50 తెవా 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సారస్వత కార్యక్రమము (ఉర్దూ): 7-00 తెవా, 7-15 ప్రగతి గీతదళ్, శ్రీమొఖవాకీ రూప్ రేఖా ప్రసంగము (హిందీ) నరసింగ్‌రావ్ మన్వి 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామసంగీతం 7-45 సుగమ్ సంగీత్ 8-00 నాటిక (విజయవాడనుండి కిలే) 8-30 అంబాదాస్ అప్టే: ఖయాల్ భాగేశ్రీ 8-45 ఎస్.వి. పాటన్‌కర్: వయొలిన్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి కిలే) 9-50 అంబాదాస్ అప్టే: ఖయాల్ 10-10 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మి (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-45 ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

60.12 మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెవా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటకగీతాలు 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-40 భక్తి రంజని, (హైద్రాబాదు నుండి కిలే) 7-00 తెవా, 7-15 హైదరాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి కిలే), 1-30 నిరాఘాటం శ్రీరామకృష్ణ శాస్త్రి: వయొలిన్ 1-50 తెవా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెవా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియోవార్తావాహిని (హైద్రాబాద్ నుండి కిలే), 7-40 లలిత సంగీతం: వి. సరస్వతి 8-00 వసుమతి, నాటిక 8-30 ఆకాశవాణి బృందగానం 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, ఎస్. కృష్ణస్వామి 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: వి. సరస్వతి 9-30 టాగూర్: ప్రసంగం 9-50 నిరాఘాటం శ్రీరామకృష్ణ శాస్త్రి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భారత దేశంలో పోర్చుగీసుస్థావరాలు

పాకిస్తాన్ ప్రభుత్వ వ్యాఖ్యానం

కరాచి, మే 29

గోవాతో సహా పోర్చుగీసు స్వాధీనంలోనున్న భారత భూభాగాలు ఇండియాలోని పోర్చుగీసు రాష్ట్రమని నిన్న పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో వ్యాఖ్యానించింది.

వాణిజ్య మంత్రిత్వము నుండి విడుదలచేయబడిన యీప్రకటనలో "భారత దేశములోని పోర్చుగీసు రాష్ట్రానికి చేయబడు ఎగుమతులు యితర దేశాలకు చేయబడు ఎగుమతులవలెనే భావింపబడి ఎగుమతి బోనస్ పథకంకింద బోనస్ గడించబడుతుంది" అని యుంది.

మానుకోటలో బాలికోన్నత పాఠశాల ఆవశ్యకత

(మానిలేఖరి)

మానుకోట మే 29

జూన్ నెలలో విద్యాసంస్థలు ప్రారంభమయ్యే రోజు దగ్గర పడుతున్నకొద్దీ యిక్కడ పాఠశాలలకు వెళ్ళి విద్యాభ్యాసము చేయు బాలికల తలిదండ్రులకు, పోషకులకు తమ బాలికలు చదువు కొనుటకు ప్రత్యేకముగా బాలికోన్నత పాఠశాల నెలకొల్పబడాలన్న చిరకాల వాంఛితం యేదో విధముగా యీయేడు నెరవేరబోతున్నదన్న వదంతులు విని సంతృప్తిని ప్రకటిస్తున్నారు.

ఇంతవరకు యిక్కడ బాలికల మాధ్యమిక పాఠశాలగా నిర్వహించబడుచున్న విద్యాసంస్థను యీవిద్యా సంవత్సరములో ఉన్నత పాఠశాలగా మార్చుటకు జరుగుచుందని పట్టణంలో అనుకోవటము జరుగుచున్నది.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి గత జనవరిలో ఈ వూరు వచ్చిన సందర్భములో జరిగిన ఒక బహిరంగసభలో ఆయన యీవిషయములో యిచ్చిన హామీ యిప్పుడు బాలికల తలిదండ్రులకు పోషకులకు కొంత ఆశను కల్పిస్తున్నది ఉన్నత పాఠశాల యేకారణము చేతనైనా యీ సంవత్సరము ఇక్కడ ఏర్పాటు చేయనిపక్షములో తమ పిల్లలను ఇటు హైద్రాబాదు నగరానికో లేక దగ్గరలో బాలికల హైస్కూలు వున్న వున్న మరో పట్టణానికో చదువు నిమిత్తము పంపుకోవలసిన స్థితిలో వారున్నారు.

స్థానికముగా ఉన్నమిడిల్ స్కూల్ స్థాయిని పెంచి దానిని హైస్కూలుగా మార్చుటము విషయములో పౌరులు తమ సుముఖత్వాన్ని వెల్లడిస్తున్నారు. కొంతమంది పురప్రముఖులు గరల్స్ హైస్కూలును యిక్కడ ఏర్పాటు చేయవలసిందని కోరుతూ విద్యాశాఖాధికారులకు ఒక మెమోరాండాన్ని పంపారు. యింకా వారు యీ విషయములో అధికార్లవద్దకు రాయబారం వెళ్ళే వుద్దేశ్యముతో వున్నట్లు తెలుస్తున్నది.

అలారంగొలుసు లాగిన యాత్రికునికి జరిమానా

ఢిల్లీ-మద్రాసు జనతాలో యీనెల 25వ తేదీరాత్రి ప్రయాణము చేస్తున్న ఝాన్సీకి చెందిన కైలాస్‌చందర్ అనేయువకుడు డోర్నకల్ స్టేషన్ సమీపములో నిష్కారణముగా అలారము గొలుసులాగి రైలును ఆపినందుకుస్థానిక మేజిస్ట్రేట్ అతనికి రూ. 25 లు జరిమానా విధించారు. ఈ యువకుడు తల్లి,సోదరులతో కలిసి తీర్థయాత్రలు చేయడానికి ధనుష్కోటికి ప్రయాణమై పోతుండగా యీ సంఘటన తటస్థించింది.

దుర్మరణం

ఫాస్టు ప్యాసింజెరు కదిలి పోతుండగా ఒక లంబాడీ ప్రయాణికుడు మానుకోట రైల్వేస్టేషన్ సమీపంలో తొందరగా రైలునుంచి దిగబోయి, పొరపాటున రైలు క్రిందపడ్డ కారణాన గాయపడి మృతి చెందాడు. డోర్నకల్ రైల్వేపోలీసు అధికారులు శవ పంచాయతి జరిపారని తెలుస్తున్నది

లక్ష్మీపురంలో దొమ్మీసేరం

లక్ష్మీపురానికి చెందిన బండారి రాములు అనేవాని యింటి మీదికి 7 గురు యీనెల 22వ దొమ్మీగా పోయి అతనిని ఇంటినుంచి బయటకు బలవంతాన తీసుకవచ్చి కొట్టారని, యీ అనుమానితులలో ఒకడు అతని ముక్కును కత్తితోతోసి హింసించాడని యిక్కడి పోలీసులకు రాములు వద్దనుంచి వచ్చిన ఫిర్యాదులో పేర్కొనబడినది. ఈ సమాచారము అందగానే పోలీసు ఉద్యోగులు రాములును బాధించిన 7 గురిలో 6 గురిని అరెస్టు చేశారు. ఆఖరివాడు పరారిలో వున్నాడు.

ఈ ఫిర్యాదు చేసిన రాములు యీ అరెస్టు అయిన 6 గురిలో ఒకనికూతురుతో అక్రమ సంబంధం కలిగి వున్నందున యేర్పడిన తగాదా కారణంగా వారితనిని హింసించటము జరిగిందని తెలుస్తున్నది.

నెల్లూరు రైల్వే పోలీసు స్టేషన్‌పై దాడి

ఇద్దరు పోలీసులకు గాయాలు

నెల్లూరు, మే 29

మొన్నరాత్రి కొందరు నెల్లూరు రైల్వే పోలీసు స్టేషన్‌పై దాడి జేసి ఇద్దరు పోలీసుల్ని గాయపరిచారు. అందులో ఒకరికికత్తిపోట్లు తగిలాయి. తరువాత నల్గురు అరెస్టుచేయబడ్డారు.

ఈ సంఘటన అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఇతర పోలీసు స్టేషన్ల వద్ద సాయుధబలగాలు ఉంచబడింది.

ప్లాస్టిక్ బాంబు ప్రేలుడు

లిస్బన్, మే 29

గత రాత్రి ఒక రైల్వేస్టేషన్‌లోని టెలిఫోన్ బూతులో ఒక ప్లాస్టిక్ బాంబు ప్రేలి నల్గురు గాయపడ్డారు.

ఖాదికమిషన్, ఖాదీబోర్డు సమన్వయంగా పనిచేయాలి

తేలీలసంఘ తృతీయవార్షికోత్సవము నారంభిస్తూ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ అభ్యర్థన

హైద్రాబాదు, మే 29

ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమల అభివృద్ధికి ఖాదీకమిషన్, రాష్ట్రఖాదీ బోర్డు అను రెండుసంస్థలు హెచ్చుసమన్వయంతో కలిసి పనిచేయుట అవసరమని గతరాత్రి తేలీల సంఘ తృతీయ వార్షికోత్సవము నారంభిస్తూ లఘు, గృహపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అభ్యర్థించారు.

పైరెండు సంస్థలమధ్య లేఖాభిప్రాయం భారత గ్రామీణ సాంఘికార్థికాభ్యున్నతులకై తలపెట్టబడిన ఉద్యమానికి ఆఘాతం కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.

అన్నిస్థాయిలలో యీ రెండు సంస్థలు మిక్కిలి సహకారంతో పని చేయాలి. అవసరప్పుడు తమకు ఎదురయ్యే సమస్యలను ఒకచోట సమావేశమై తీర్చుకోవాలని మంత్రి పొక్కిచెప్పాడు.

ఈవిషయంలో సహకారవ్యవస్థను ప్రస్తావించి హైద్రాబాద్ సంఘం సాధించిన అభివృద్ధిని శ్రీ కొండాలక్ష్మణ్ ప్రశంసించారు. నిస్స్వార్థ సేవాపరాయణులు యీ సంస్థలను నిర్వహిస్తున్నారు. ఏదైనా సహకారసంస్థ లెబ్బతిన్న అది కార్యనిర్వాహకవర్గ లోపంవల్ల లేదా నిర్వహణ లోపంవల్ల జరుగుతుంది. కనుక వివిధ సహకారసంస్థల నిర్వహణకు అర్హులైన వ్యక్తులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

ఉన్నసంస్థలు పటిష్ఠం కాకముందే పెక్కు యితర సహకార సంస్థలు స్థాపించుటను మంత్రి నిరసించారు. జిల్లాపరిషత్తులు, పంచాయత్ సమితులచ్చారాసంస్థలస్థాపనకై అభ్యర్థన పత్రాలను తెప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి చెప్పారు. సహకారసంఘాలకు వ్యతిరేకంగా ఖాదీ, కమిషన్ ట్రస్టు, రిజిష్టర్ చేయబడిన సంఘాలను గ్రామీణ ఆర్థికాభ్యున్నతికి పాల్గొనించుట పొరపాటని ఆయన అన్నారు.

గ్రామైక్యసమితుల నూతనవిధానాన్ని మంత్రి ప్రశంసించారు. ఇవి కేవల జనాభాకై యేర్పాటుచేయబడును. వారికి అవసరమగు ఖాదీ, గ్రామపరిశ్రమల ఉత్పత్తులను యివి సర్వేచేస్తాయి. అతర్వాత అవసరమైన వస్తువులు తయారుచేయవచ్చు సమష్టిపథకంక్రింద ఉత్పత్తి విక్రయ విభాగాలనుకూడ నిర్వహించుటకు యీసమితులు తోడ్పడతాయి.

గతసంవత్సరం హైద్రాబాద్ ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమల బోర్డు 11 వేల లాభాన్ని గడించిందని మంత్రి నావ్వొస్తూ శ్రీ బాబుప్రసాద్ చెప్పారు. 1954లో రు. 1800 వాటాధనంతో ఆరంభింపబడిన యీసంఘం వాటాధనాన్నికూడ అధికంచేసుకుంది

ఖాదీతర్వాత, నూనె పరిశ్రమ ప్రముఖ స్థానాన్నాక్రమించిందని నూనెపరిశ్రమ నిర్వాహకులు శ్రీ ఎస్. చంద్రమౌళి తమనివేదికలో వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 200 సహకారసంఘాలు పనిచేయుచున్నవి. వర్తమానసంవత్సరంలో మరో 50 స్థాపింపబడునని, ప్రదేశ్‌లో పండించబడుచున్న నూనెగింజలవల్ల యీ పరిశ్రమకు మంచిఅవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

నవ్యసాహితీ సమితి రచయితల గోష్ఠి

హైద్రాబాద్, మే 29

రవీంద్ర జయంతి సందర్భముగా వై. ఎం. సి. ఏ. హాలులో 28వ తేదీ సాయంత్రము నవ్యసాహితీ సమితి ఆధ్వర్యాన రచయితలగోష్ఠి జరిగింది. శ్రీ సుబ్బరామశర్మ అధ్యక్షత వహించారు. రవీంద్రుని గీతాలను శ్రీమతి వి. సరళ, నూకల చిన సత్యనారాయణ, చిత్తరంజన్, పి. విశ్వనాథం మున్నగువారు గానము చేశారు. రవీంద్రునికి శ్రద్ధాంజలి సర్పిస్తూ శ్రీ చక్రవర్తి రంగస్వామి ఒక వాక్చిత్రాన్ని, శ్రీ పోతుకూచి సాంబశివరావు ఒకగేయాన్ని చదివారు. వచన కవితా విశేషాల్ని గురించి శ్రీ కుందుర్తి ఆంజనేయులు ప్రసంగించారు. శ్రీయుతులు యాదవరెడ్డి, ఎం. హెచ్. కేశవరావు, భుమిడి శ్రీరామశర్మ, బి. వి. ఆర్. శర్మ తదితరులుకూడా తమ రచనలను చదివారు.

ఉత్పత్తి బోనసు

హిందుస్తాన్ విమాన కర్మాగార కార్మికులకు

బెంగ్లూరు, మే 29

రు. 500 కనీస వేతనాన్ని పొందే హిందుస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ కార్మికులకై వర్తమాన సంవత్సరానికి తలా రు. 85 ఉత్పత్తి బోనసు ఇవబడగలదని రక్షణ మంత్రి వి. కృష్ణమీనన్ ప్రకటించాడు ఈ ఉత్పత్తి బోనసు వల్ల 15 వేల మంది కార్మికులు లాభపడగలరు.

—పాలేపున వ్యాపారాలు.—
మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు అండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మే 29

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటె 100 కిలో గ్రాములు	
పాలకుంటలు బియ్యం	57-00 60-00
గుజ్జులు ,,	60-00 62-00
నెం. 19 నెంబర్లు	57-00 63-00
దొడ్డు బియ్యం	54-00 55-50
గర్కులు	52-00 54-50
వానకరాంలు	59-00 63-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	50-00 52-00
24 నెంబర్లు	63-00 66-00
ఎస్. కె. కె. బియ్యం	68.50 66-00
కొత్త సాంబర్లు	66-00 78-00
పాతసాంబర్లు	68-00 75-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చ జొన్నలు	84-00 85-50
చట్టి జొన్నలు	80-00 84-00
తెల్ల జొన్నలు	37-00 40-00
పసుపు	88-00 98 00
కందులు పెద్దవి	42-00 44-50
కందులు చిన్నవి	88-00 89-50
మినుములు	55-00 59-00
సెనగలు	44-00 47-50
పెసలు	52-00 56-00
పులవలు	84-00 85-00
నెల్లెం	80-00 42-00
మిరపకాయలు	90-00 185-00
చింతపండు	70-00 95-00
వుల్లిగడ్డ	10 00 12-50
యెల్లిగడ్డ	50-00 65-00
తెల్ల నువ్వులు	182-00 150-00
ఆముదాలు	65-00 67-50
దనియాలు	85-00 95-00
కుసుమలు	50-00 54-00
యిలాతివల్కు పెద్దది	115-00 119-00
యిలాతివల్కు నం॥18	82-00 90-00
బన్‌సిగోధుమలు	54-00 58-00
శర్బతి గోధుమలు	44-00 51-00
పత్తిగింజలు	82-00 85-00
కందిపప్పు పెదది	57-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	49-00 55-00
మినుపపప్పు	74-00 76-00
పెసరపప్పు	71-00 75-00
వల్కునూనె 10 కిలో	21-00 21-62
కల్లిపిండి	25-00 25-50
అనుములు	84-00 41-00

ఈ వ్యాపారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోగలరు.

కేరళ స్పీకరు పదవి

అభ్యర్థి నిర్ణయం విషయమై నెహ్రూతో మంతనాలు

దుర్గాపూర్, మే 29

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సి కె. గోవిందన్ నాయర్ యీ ఉదయము ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి, కేరళ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిర్ణయించే విషయమై సమాలోచించారు. శాసనసభ కాంగ్రెసు పార్టీనాయకుడు శ్రీ ఆర్. శంకర్ కూడా నిన్న నెహ్రూనుకలిసి మాట్లాడారు

ముస్లింలీగ్ సభ్యుడు సేతిసాహెబ్ మరణమువల్ల కేరళ శాసనసభాపతి స్థానము ఖాళీపడింది.

శ్రీ గోవిందన్ నాయర్, శ్రీ శంకర్ యిరువురూ తిరిగి ప్రధాని నెహ్రూను 31న ఢిల్లీలో కలువగలరు.

స్పీకర్ పదవికి తిరిగి ముస్లింలీగ్ అభ్యర్థినే నిలుపాలన్న అంశముపై కేరళ కాంగ్రెసులో అభిప్రాయ భేదాలున్నాయి.

సర్సాపూర్ సమితి స్థాయీసంఘాల ఎన్నిక

ఆదిలాబాద్, మే 29

సర్సాపూర్ పంచాయత్‌సమితి స్థాయీసంఘాలు ఐదింటికి సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వర్‌రావు అధ్యక్షతన ఎన్నికలు నిర్వహింపబడినవి. మే 24న నిర్వహింపబడిన యీ ఎన్నికల్లో వ్యవసాయమునకు శ్రీ గంగారెడ్డి, సహకారమునకు శ్రీయుతులు కృష్ణారెడ్డి, లింగారెడ్డి, విద్య, సాంఘిక సేవకు శ్రీ హమీద్‌ఖాన్, రహదార్లు మరియు పనులకు శ్రీ మల్లయ్య, ఫైనాన్స్, టాక్సేషన్‌కు శ్రీయుతులు దామోదర రావు పరిశాకర్ రెడ్డి కోఆప్టు చేసుకోబడినారు.

లండన్‌లో కమలా లక్ష్మణ్ భరత నాట్య ప్రదర్శనలు

లండన్, మే 29

కమలా లక్ష్మణ్, ఆమె సోదరీమణులు రాధ, వాసంతి లండన్‌లోని స్కాలా థియేటర్‌లో జరిపిన భరత నాట్య ప్రదర్శనలను బ్రిటిష్ పత్రికలు విశేషముగా ప్రశంసించినవి.

దిగార్డియన్ పత్రిక, అబ్జర్వర్ పత్రిక ఆమె గొప్ప నాట్యకత్తెలలో ఒకతె అని పేర్కొన్నాయి.

ఇండియాలో ఫర్ వృక్షాల పెంపకం

హిమాలయా ప్రాంతాలలో సాధ్యమని రష్యన్ నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 29

న్యూస్ ప్రింటు కాగితం తయారీకి బహుళంగా ఉపయోగింపబడగల ఫర్ వృక్షాల్ని ఇండియాలో పెంచడము అసాధ్యం కాకపోయినా చాలా కష్టమని కొందరు పాశ్చాత్య శాస్త్రజ్ఞులు వెల్లడించిన అభిప్రాయాన్ని రష్యా వృక్షశాస్త్ర నిపుణుడు డా॥ పెట్లాపిన్ నేడుఖండించాడు. ఫర్ వృక్షాల్ని భారత దేశంలో హిమాలయా ప్రాంతంలో పెంచే అవకాశం ఉన్నదని ఆతడు తెలిపాడు.

నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ డా॥ పెట్లాపిన్ రష్యా నుండి ఫర్ వృక్షాలవిత్తనాలు పంపిస్తామనికూడా పేర్కొన్నాడు.

డా॥ పెట్లాపిన్ మూడు వారాలుగా మనదేశంలో పర్యటించాడు. ఆయనతోపాటు మరో 5 గురురష్యా వృక్షశాస్త్ర నిపుణులు కూడా పర్యటనలో ఉన్నారు. ఇండియాలో వివిధ ప్రయోజనాలకు ఉపయోగ పడగల వృక్ష సంపత్తి ఎంతో ఉందని యీనిపుణులు అభిప్రాయం వెల్లడించారు. రష్యాలో ప్రయోగించిచూడడానికిగా నిపుణులజట్టు 6 వేల నమూనా మొక్కలను, వెయ్యిరకాలవిత్తనాలను తీసుకుపోతున్నామని తెలిపారు కూడా. అందుకు బదులుగా ప్రయోజనకరమయిన కొన్ని మొక్కల్ని ఇండియాకు అందజేస్తారట.

పూనావద్ద నాటుబాంబు ప్రేలుడు

పూనా, మే 29

పూనా - సతారారోడుపై కత్రజ్ ఘాట్ సమీపంలో ఒక మోటారు కారుపై తోసియపడిన నాటు బాంబు ప్రేలి ముగ్గురికి గాయాలు తగిలాయి. గతరాత్రి జరిగిన యీ సంఘటనలో డ్రయివరుకు తీవ్రంగాగాయాలుతగిలినట్లు తెలుస్తున్నది.

ఒకవ్యక్తి సైకిలును బాంబుప్రేలిన చోట వదిలివేసి పారిపోతుండగా పట్టుబడ్డాడు.

కేంద్రసమాచారశాఖ ఫైళ్ళు అగ్నికాహుతి

న్యూఢిల్లీ, మే 27

కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌లోని ఉత్తర బ్లాకులో నిన్న సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించినమాచార పరిసారశాఖకు చెందిన రికార్డుల గదిలోని కొన్ని ఫైళ్ళు తగులబడిపోయాయి.

ఫిల్లిఫైర్ సర్వీసువారు యీమంట లను వ్యాపించకుండా చేయడానికి 70 నిమిషాల సమయం పట్టింది. దగ్గరి ఉద్యానవ ప్రదేశంలో పనిచేస్తున్న ఒక తోటమాలి యీ అగ్ని ప్రమాదాన్ని కనిపెట్టాడు.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, మే 29

బంగారము	188-00
అశోక్ చీపులు	188-75
సవరన్	94-00
వెండి 100 తు.	282-00
చిల్లర	2-87

టెండర్ నోటీసు

ఈ సొసైటీ యొక్క 1960 మోడల్ కొత్త విల్లీస్ స్టేషను వ్యాను (ఫోర్ వీల్ డ్రయివ్)ను కొనదలచిన వారు పై అడ్రసునకు సీలు తో కూడిన టెండర్లు ది. 3-6-61వ తేదీలోపున పంపగోరు చున్నాము. సదరు వ్యాను కొలది నెలల క్రితమే కొనబడి మంచి కండిషన్‌లో యున్నది. పంపబడిన సీల్డు టెండర్లు ది. 4-6-61 తేదీ సాయంత్రం 4-00 గంటలకు యీ సొసైటీ పాలకవర్గ సభ్యుల సమక్షములో తెరువబడును. యీ సొసైటీ పాలకవర్గమువారు హెచ్చు టెండర్ దారునకు వ్యానును అమ్ముటకుగాని, నిరాకరించుటకుగాని అధికారములు కల్గియున్నారు. ఇతర విషయములు ఆఫీసులో తెలుసుకొన గలరు.

సం. వల్లూరు కేశవరావు,
వైస్ ప్రెసిడెంట్.
కృష్ణాజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లి॥ విజయవాడ-2
పి. బి. నం. 340.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జిల్లా వ్యవసాయాధికారి నల్లగొండ
1961-62 సంవత్సరమునకు రవాణా
టెండర్ నోటీసు

1960-61 సంవత్సరము నల్గొండ జిల్లాలోని ప్రదేశములకు జడ్‌చర్ల, ఖమ్మం, భువనగిరి స్టేషనులనుండి విత్తనములు, ఎరువుల రవాణా కొరకు లారీ కంట్రాక్టర్లనుండి 15-6-1961 వరకు యీ కార్యాలయమునకు అందుకట్లు సీల్డు టెండర్లు కోరబడు చున్నవి.

కంట్రాక్టుకు అవసరమయిన నిబంధనలు, షరతులు మరియు వివరములకు జిల్లా వ్యవసాయాధికారి, నల్గొండకు వ్రాయండి:

(సం.) ఎస్. వెంకట రమణప్ప,
జిల్లా వ్యవసాయాధికారి, నల్గొండ.

7 వ దిగ్విజయ సంయుక్త వారం!
డి. బి. ఎన్. వారి
పెండ్లి పిలుపు

చిత్రా లక్ష్మి వేంకటలక్ష్మి
సికింద్రాబాద్. వరంగల్. ఖమ్మం.
ఆటలు: 6-00, 9-30.
తదుపరిమార్పు: సెలెక్టు-బొల్లారం. జగత్-సైదాబాద్.
—పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
"తుమ్ రూఠ్‌కర్ మై మనాతా రహుం....."
హై మెరి ఉల్‌ఝినజర్ పర్ దేశ్‌కే సంగ్....."
ఫిల్మ్ యు గ్స్:
ఆస్కాపంచి
సంగీతం: శంకర్ జైకిషన్.
తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్‌మెహర, నజీర్‌హుస్సేన్, లీలాచట్నీస్, సుందర్, షామిందర్ (నూతనస్టార్).
**అశోక

నగర వార్తలు

ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్క్ నూతన కార్యాలయం

మే 27 న గోపాలహాల్ వార్డు నంబర్ 14 లో ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్క్ నూతన కార్యాలయానికి, వయోజనపాఠశాల ప్రారంభోత్సవం జరుపుతూ వయోజనులకు విద్యగరపు అవశ్యకతను శ్రీమతి రోడామిస్త్రీ ఎమ్. ఎల్. ఏ. వివరించింది. ఈరంగంలో నిమగ్నమై యున్న కార్యకర్తలను ప్రభుత్వము ప్రోత్సహించాలని ఆమె కోరింది.

శ్రీయుతులు జానకీ ప్రసాద్, ఓం ప్రకాశ్ మిశ్రా, డి. సత్యనారాయణ శాస్త్రి, మహమ్మద్ సుల్తాన్, శ్రీమతి కమలాదేవి వందేమాతరం యీసమావేశంలో ఉపన్యసించారు. ఆతర్వాత హైదరాబాద్ కాంతి అర్ట్సు అకాడమి వినోద కార్యక్రమాన్ని నిర్వహించింది.

తుపాకి కాల్పులకు ఒకని మృతి

కొల్లాపూర్, మే 29

ఇక్కడికి 12 మైళ్ళ దూరానగల మనగాల్ గ్రామంలో గుర్తుపట్టబడని ఒక వ్యక్తి తుపాకి కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు. మరొకరు గాయపడ్డారు. ఈ సంఘటన నిన్న జరిగింది.

శ్రీ కూచిపూడి నృత్యనిలయము (1-8-481/2 చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయము చివర) నాట్యాచార్యులు: శ్రీ భాగవతుల రామతోటయ్య నిర్వహణలో 9 జూన్ నుండి ప్రారంభించబడుతుంది. తరగతులు ప్రతిరోజు సాయంకాలము 5 గంటలనుండి 8 గంటల వరకు ఉంటాయి.

నేడే చూడండి.

నవమోహనాంగుడు, నవనీత చోరుడు అయిన కృష్ణభగవానుని ప్రేమగాథ!

మహేందా పిక్చర్సు వారి

కృష్ణ ప్రేమ

నిర్మాత: ఎమ్.వి.ఆర్.ఎ.దాస్. దర్శకుడు: ఆదుర్తి

సంగీతం: పెండ్యాల.

కా॥ జమున, ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, మొ॥

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

శ్రీనివాస్ - వరంగల్

ఆటలు: 2-30, 6-15, 9-30.

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

మత్స్య పరిశ్రమాభివృద్ధి సహకార సంఘాలు

గంగపుత్ర సంఘ వార్షికోత్సవంలో ముఖ్య మంత్రి సూచన

హైదరాబాద్, మే 29

సహకార ఉద్యమమును అభివృద్ధి చేయు అవసరాన్ని నొక్కి చెపుతూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తాను సమష్టిగా పని చేసినచో, సాంఘిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రజలు గ్రహించాలని గతరాత్రి సుల్తాన్ షాహిలో నగర గంగపుత్ర సంఘ ద్వితీయ వార్షిక సమావేశంలో మాట్లాడుచు చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యంగా నదులతో కూడిన ఆంధ్రలో మత్స్యముల అభివృద్ధికి అధిక అవకాశాలున్నాయని, గంగపుత్రులు సహకార సంఘాల నేర్పాటు చేసుకొని తమ అభ్యున్నతికై కృషిచేయాలని, పరిస్థితిని బాగు పరచుటకు రాష్ట్ర ప్రభుత్వం కూడ కొన్ని పథకాలను ప్రతిపాదించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకు క్రితం నగర గంగపుత్ర సంఘాధ్యక్షులుగ శ్రీ ఎమ్. ఎ. దేవరాజ్ ముఖ్య మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు వాసుదేవ నాయక్ ఎం.ఎల్.ఏ; మత్స్యశాఖాధ్యక్షుడైన రెక్టర్ మోహన్ రావు, తదితరులు కూడ ఈసమావేశంలోపాల్గొన్నారు.

—...

విశ్వకవి జయంత్యుత్సవం

శాయంపేట, మే 29

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూరు జయంత్యుత్సవములు శ్రీ రవీంద్ర గ్రంథాలయ పక్షమున 24 వ తేదీ బుధవారం నాడు జరుపబడినవి. ఉదయము మేలుకొలుపు గీతంతో గ్రంథాలయమునుండి బయలు దేరి గ్రామమంతటా ప్రభాత ఫేరీ జరుపబడినది. గ్రంథాలయాధ్యక్షులు శ్రీ వలుపదాసు వెంకటమల్లయ్యగారే పతాకారోహణము గావింపబడినది. గ్రంథాలయాభివృద్ధినిమిత్త మైఉదారులవద్ద 100/-కు పైగా విరాళములు సేకరింపబడినవి. సుమారు 100/-లు విలువ చేయు గ్రంథాలయోపయుక్తమగు ఫర్నీచరు చేయించివిచ్చునట్లు వాగ్దానములు గైకొనబడినవి. ఐదు జతల ఎద్దులబండిపై విశ్వకవిటాగూరు చిత్రమునుంచి గ్రామంలో ఊరేగింపు సాయంత్రం జరిగింది.

ఊరేగింపు కార్యక్రమం అంతకాగానే రాత్రి గ్రామపంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మీకాంతరావు అధ్యక్షతన బహిరంగసభ ఆరంభమయింది. శ్రీ కుసుమస్వామి స్వాగతోపన్యాసమునొసంగిరి. శ్రీ కె. గురుమూర్తి ప్రారంభోపన్యాసము నిచ్చిరి. శ్రీయుతులు వెంకటమల్లయ్య, కె.వీరస్వామి, బి.శంకరయ్య విశ్వకవి టాగూరు విశ్వమానవతాతత్వం, కవితా గాంభీర్యం, కళానైపుణ్యములగురించి ఉపన్యసించిరి. గ్రంథాలయపక్షమున నిర్వహింపబడిన వ్యాసరచన, ప్రపంచజ్ఞాన పోటీలలో శ్రీ కె. రామనాథం, సామలవీరేశం, బి. కైలాసం (విద్యార్థి) అనువారలకు ప్రథమ బహుమతులు శ్రీ బి. సాంబయ్య, బి.చుక్కయ్య, బి.నరహరి అనువారలకు రెండవ బహుమతులు సభాధ్యక్షులచే ఇవ్వబడెను.

గ్రంథాలయ కార్యదర్శి యగు శ్రీ సామల ఉప్పలయ్య కృతజ్ఞతల నర్పించినారు.

"జనగమన" తో సభాకార్యక్రమం ముగిసినది.

2-6-61 (శుక్రవారం) విడుదల

రామాయణములోని అపూర్వమైన శృంగార గాథ.

స్త్రీ వాసనయే ఎరగకుండా పెరిగి అంగదేశ నర్తకి మాయవలన తీసికొని పోబడి అంగదేశ రాజుకు అల్లుడై దశరథునిచే పుత్రకామేష్టి యాగము నిర్వహింపచేసిన ఋష్యశృంగుని గాథ!

గీతా పిక్చర్స్ వారి:

ఋష్యశృంగ

తా: రాజసులోచన, హర్నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె.రఘురామయ్య, కాంతారావు సూరిబాబు, కె. వి. ఎస్. శర్మ, పేకేటి, గిరిజ, మాలతి మరియు కుచలకుమారి.

దర్శకత్వం ముక్కామల. సంగీతం టి. వి. రాజు.

ప్రభాత్ హైద్రాబాద్. **చిత్రా** సికింద్రాబాద్.

తదుపరి మార్పు: లక్ష్మి-వరంగల్.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

విదేశాల్లో ఇండియా వ్యతిరేక ప్రచార ఖండన

భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు

న్యూఢిల్లీ, మే 29

ఇండియా-చైనా సరిహద్దు తగాదాను గురించిన భారత ప్రభుత్వ దృక్పథాన్ని స్పష్టంచేసే నిమిత్తం విదేశాల్లో ప్రచారంపట్ల భారత ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నట్లు తెలుస్తున్నది. భారత నాయకుల్ని సామ్రాజ్యవాదులుగా చిత్రిస్తూ చైనా జారీ చేస్తున్న ప్రచారాన్ని ఖండించడమే ఇండియా ప్రచారంలోని ముఖ్యాంశంగా ఉంది. విదేశీ సహాయాన్ని ఇతోధికంగా పొందడానికే చైనాతో వివాదాన్ని ఇండియా అపరిష్కృతంగా పొడిగిస్తున్నదన్న ప్రచారాన్నికూడా ఇండియా ఖండిస్తున్నది.

ఈ ప్రచార సందర్భంగా ఇండియా తన వాదనను బలపరుచుకోడానికి మాత్రం శాపత్రయ పడడంలేదు. అనువైన సందర్భాల్లో ఇండియా విధానాన్ని స్పష్టం చేయాల్సిందిగా భారత ప్రతినిధులకు ఆదేశాలు ఇవ్వబడినవి. సరిహద్దు వివాదంపై భారతాధికారుల నివేదికను దాదాపు డజను విదేశ భాషల్లోకి తర్జుమా చేశారు. వీటి ప్రతులు విదేశీ పత్రికలకు అందజేశారు. విదేశాల్లోని రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు కాలేజీలు, యూనివర్సిటీలు, లైబ్రరీలకు కూడా యీ ప్రతులు పంచిపెట్టారు.

ఆలిండియా రేడియో కూడా తన విదేశీ ప్రసారాల్లో ఇండియా దృక్పథాన్ని స్పష్టం చేస్తున్నది. ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని ఖండించడానికి టిబెటన్ భాషా ప్రసారాల్లో ప్రత్యేక కృషిచేయబడుతున్నది.

—...

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా తన ప్రభుత్వపు విదేశాంగ విధానాన్ని బలపరుస్తూ చేయబడే తీర్మానాల మీద తాను ప్రసంగించడం ఉండదనీ అయినా యీసారి ఆ సంప్రదాయాన్ని వదిలివేసి తాను ప్రసంగించడం ద్వారా పోర్చుగీసు వలసరాజ్య తత్వంపట్ల భారత ప్రజలెంత తీవ్ర భావం కలిగి ఉన్నారో వ్యక్తమైతే చాలునని ఆ భావాన్ని అంగోలా ప్రజలు, పోర్చుగల్ ప్రభుత్వమూ గమనించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడుతున్నానని శ్రీ నెహ్రూ వివరించారు.

పోర్చుగీసు ప్రభుత్వం ఎన్నాళ్ళో యిక యీ వలసల్ని నిర్వహించలేదనీ త్వరలోనే గోవాకూడా భారతాంతర్భాగం కావడం మనం చూడగలమనీ శ్రీ నెహ్రూ ప్రకటించారు. జాన్ ఫాస్టర్ డల్లెస్ పోర్చుగల్‌ను బలపరచడాన్ని ప్రస్తావించి యిలాగే మరికొన్ని అగ్రరాజ్యాలుకూడా ప్రవర్తిస్తున్నాయనీ యివి ఇంత గ్రుడ్డిగా ఎలా ప్రవర్తిస్తాయో అర్థం కావడం లేదనీ అన్నారు. పోర్చుగల్‌లో బ్రిటన్ విదేశాంగ మంత్రి పర్యటన చేస్తుండడం కూడా ప్రస్తావించి యీ పర్యటనపై తాను వాఖ్యానించడం సబబు కాకపోయినప్పటికీ అంగోలాలో ఒక వంక అలా మారణహోమం జరుగుతుంటే ఒక అగ్రరాజ్యపు విదేశాంగ మంత్రి పోర్చుగల్‌కు స్నేహ పర్యటనకు రావడం ఆశ్చర్యమనిపించకపోదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా అంగోలా ప్రజల డిమాండును బలపరుస్తుందని అంగోలా ప్రజలకు అండగా ఉండగలదనీ శ్రీ నెహ్రూ యీ సందర్భంగా ప్రకటించారు. అయితే ఇండియా చేయగలిగినది నైతిక సహాయం మాత్రమేనని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

డా॥ రాంసుభాగ్ సింగ్ (బిహార్) విదేశాంగ వ్యవహారాల తీర్మానాన్ని బలపరుస్తూ వలస రాజ్యతత్వానికి ఐక్యరాజ్య సమితి ప్రాతికూల్యాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తున్న పోర్చుగల్ 8 శతాబ్దాలుగా అంగోలాను అంటిపెట్టుకొని ఉన్నదనీ ఇప్పటికైనా పోర్చుగల్‌ను బలపరుస్తున్నందుకు ఇండియా ఎలా భావిస్తున్నదీ నాటో రాజ్యాలకు స్పష్టం చేయాలనీ అన్నారులాంసోస్ శాంతస్థాన్నిప్రపంచ నిరాయుధీకరణను ఆయన కోరారు.

ఒక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ విషయం తీర్మానంలోప్రస్తావించ లేదని ప్రశ్నించాడు. అందుకు శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిస్తూ కొన్ని అగ్రరాజ్యాలు శ్రీ దయాళ్ ఉనికిని అస్తవ్యస్తం చేయదలిచి ప్రయత్నించాయనీ శ్రీ దయాళ్ మాత్రము ఎంతో సమర్థవంతంగా పనిచేశారనీ ఆయన అక్కడ ఉండడం ఉండకపోవడం మనకు అనవసరమనీ మనకు కావలసినది శాంతో సమస్య అనీఅన్నారు.

తర్వాత అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

—...

నల్లగొండలో విశ్వకవి శతవార్షికోత్సవం

నల్లగొండ, మే 29

(మా విలేఖరి)

నల్గొండ హైస్కూల్ ఆవరణలో విశ్వకవి రవీంద్రుని శతవార్షికోత్సవం నిన్న జరుపబడినది. ఈ సందర్భములో యేర్పాటు చేయబడిన సమావేశానికి జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ సుబ్బారావుఅధ్యక్షతవహించారు. సమావేశంలో నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి.యస్. రెడ్డి, శ్రీ అంబటిపూడి వెంకటరత్నం, శ్రీ జాషువా, శ్రీ ధవళా శ్రీనివాసరావు మొదలగు కవులు విశ్వకవి రవీంద్రుని సాహిత్యంలోని విశిష్టతను గూర్చి వివరించారు. తదుపరి రవీంద్రుని జీవితానికి సంబంధించిన ఒక డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శన ఏర్పాటు చేయబడినది.

—...

పోలవరం మన్యపు ప్రాంతములో బొంగుల కోత

ప్రభుత్వ ఉత్తర్వును రద్దుపరచాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 29

భారత దేశాన్ని ఆక్రమించాలన్న వుద్దేశ్యంలో సరిహద్దులపై కన్నువేసి యున్న పరాయి దేశాలవారి పన్నాగాలను యెదుర్కొనుటలో భారత ప్రజలు తగినంత శక్తి సామర్థ్యాలను కలిగి వున్నారని జాతీయ కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శి యం. యం. హాషీం పేర్కొంటూ పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌కు, పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు హాచ్. కె. ఖురేషికి ఒక హెచ్చరికచేశారు.

మాతృదేశాన్ని పరిరక్షించుకొనుటకు భారతీయులు సంసిద్ధులైవుండాలని ఆయనప్రజలకువిజ్ఞప్తిచేస్తూకాశ్మీరులో యేర్పడ్డ మాదిరి పరిస్థితులు కాశ్మీరులో యెలాంటి పరిస్థితులందు తలెత్తే అవకాశంలేదని శ్రీ హాషీం స్పష్టం చేశారు.

కాశ్మీర్ జాతీయ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ యం. యం. హాషీం, ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షులు ఖుర్షీద్, మంజూర్ ఖాదర్‌లు సంయుక్తంగా యిటీవల విడుదలచేసిన ప్రకటనను ప్రస్తావిస్తూచేసిన ఒక ప్రకటనలో యిది పసిపిల్లలు చేసే పిల్లచేష్ట అని వ్యాఖ్యానించారు, ఈ సంయుక్త ప్రకటన వారి తెలివి తక్కువతనాన్ని సూచించటమేకాక భవిష్యత్తులో ప్రమాదాన్ని తెచ్చేదిలా కనపడుతున్నదన్నారాయన.

—...

ఏ. హోమత్రయాగము

గోకవరం, మే 29

ఖమ్మం జిల్లా గోకవరం గ్రామములోని సదానందాశ్రమ తపోవనమున మహాసత్రయాగము 25 వ తేదీ గురువారం రోజున శ్రీశ్రీశ్రీ దర్శాత్మానందస్వామి బాలయోగీశ్వరులవారు సంకల్పించినరీతిని శ్రీశ్రీ పండిత ధూళిపేట రాజరత్నాచార్యులవారి అధ్వర్యమున ఆశ్రమవాసులచే నారంభింపబడినది. అది నిరంతరముగా 9 మాసములవరకు జరుగుచుండును.

ప్రతి పౌర్ణమినాడు బీదలకు అన్నదానము చేయబడును. చివరమాసము అష్టగ్రహ కూటమి సందర్భమున లక్ష జనులకు అన్నదానము చేయబడును. వేదపఠనము జప-తపో-యోగానుష్ఠానాదులుకూడ ప్రతిదినము జరుగుచుండును.

మనపవిత్ర సరిహద్దులు

(మొదటి పేజీ తరువాయి)

సహజీవనసిద్ధాంతాన్ని అనుసరిస్తూ మార్క్సల్ స్టాలిన్ అనుసరించిన ప్రాచీన కఠిన సిద్ధాంతాలను త్రోసివేసినందుకు కృశ్చేవ్‌ను శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అభినందించారు. స్టాలిన్ నాటి ఇనుపతెర యీనాడు రష్యాలో అంతగా లేదని ఆయన హర్షం వెల్లడించారు. ఈ పరిస్థితులదృష్ట్యా చైనా తన విధానాల్ని పునరాలోచించుకోవాలని శ్రీ శాస్త్రి ప్రతిపాదించారు. చైనా విధానం ఎలా ఉన్నా మన సరిహద్దులు మనకు పవిత్రమైనవి. వాటి రక్షణ మనకు జీవన్మరణ సమస్య. దేశరక్షణకై మనం సంసిద్ధం అవుతాము అని కూడా శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు.

పాకిస్తాన్ పన్నుగడ

ఇటీవలగా పాకిస్తాన్ కావిస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రస్తావించి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఆయూబ్ ఖాన్, ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు ఖుర్షీద్‌లు చేస్తున్న ప్రకటనలవల్ల పాకిస్తాన్ ఏ విధంగా ఆలోచిస్తున్నదో అర్థమవుతున్నదనీ ఇండియాతో ఘర్షణకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నదనీ శ్రీ శాస్త్రి వివరించారు. ఆజాద్ కాశ్మీర్‌ను స్వతంత్ర రాష్ట్రంగా ప్రకటించాలని పాకిస్తాన్ తలపోస్తున్నది. అంటే ఏదైనా ఘర్షణవస్తే తమను ఎవరూ ప్రశ్నించూపకుండా ఉండే పరిస్థితికోసం జాగ్రత్త పడుతున్నదన్నమాట అని కూడా ఆయన అన్నారు. పాక్ నాయకుల ప్రకటనలవల్ల ఉభయ దేశాల మధ్య తీవ్రత ఎక్కువైందన్నారు.

తీర్మానాన్ని శ్రీ అతుల్యఘోష్ బలపరిచారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రవర్తనపట్ల జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరించారు. సరిహద్దులలో కమ్యూనిస్టులు భారత వ్యతిరేక ప్రచారము, చైనాఅనుకూల ప్రచారము కావిస్తున్నారని ఆయన ఉదాహరించారు. భారతదేశంపట్ల కమ్యూనిస్టులకేమాత్రం ప్రేమలేదనీ మాస్ సేటుంగ్ విముక్తి సేనతో ఇండియామీదికి రానున్నాడని డాక్టర్జిలింగ్‌లో కొన్నాళ్ళక్రితం పోస్టర్లుఅంటించబడ్డాయనీ ఆయన అన్నారు. అందువల్ల చైనా, పాకిస్తాన్ ఆక్రమణలలో ఉన్న భారత భూభాగాల్ని విముక్తం చేయనిదే భారతదేశం విశ్రమించరాదని ఆయన హెచ్చరించారు.

శ్రీ పి. సెఢీ ఒక సవరణతెస్తూ కమ్యూనిస్టుల విధ్వంసక చర్యలపట్ల తగుచర్యలు గైకోవాలని కోరారు.

తరువాత జరిగినచర్చలో పలువురు పాల్గొని చైనా, పాకిస్తాన్ల దురాక్రమణకు తగు జవాబివ్వాలని కోరారు. తుదకు తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప్రజలు చేతిపనులను ప్రోత్సహించాలి

శ్రీ కొండా లక్ష్మణ్ అభ్యర్థన

హైద్రాబాద్, మే 29

నిరుద్యోగసమస్య నెదుర్కొనుటకు ప్రజలు చేతిపనులను ప్రోత్సహించాలని నిన్న సుల్తాన్‌బజార్ మున్సిపల్ మల్లీలో సేల్స్ ఎంపోరియం వారంభిస్తూ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు. పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య అధ్వర్యమున యీ ఏంపోరియం నిర్వహింపబడును.

చేతి పరిశ్రమలను ప్రోత్సహించుటకు రాష్ట్రప్రభుత్వం పెక్కు పథకాలను సిద్ధంచేసిందని ఇవి లఘు పరిశ్రమలద్వారా, సహకారసంస్థల ద్వారా అమలుపరచబడతాయని, కొన్ని ప్రత్యేక పనులకు ఋణాలు కూడ యివ్వబడునని మంత్రి తెలిపారు.

పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం తమ స్వాగతోపన్యాసములో నిరుద్యోగ సమస్యను తీర్చు నుద్దేశంతో ఎఫ్.ఐ.సి. ఒక ప్రత్యేక శాఖ నేర్పాటుచేసిందని, అది పథకాలను తయారుచేసి వాటిని అమలుపరుస్తుందని, యింతవరకు నగరంలో 8చేతి పనులు, ఎంబ్రాయిడరీ కేంద్రాలు స్థాపింపబడినవని చెప్పారు.

సహకార సంస్థలు ఉత్పత్తి చేయువస్తువులను ప్రజలు అభిమానించాలని మేయర్ శ్రీ దుసాజ్ కోరారు.

నగరంలో నిరుద్యోగ సమస్యను తీర్చుటకు సహకార సంస్థలు, యితర సంస్థలు చేపట్టుపనులకు తన శాఖ సంపూర్ణ సహకారమిస్తుందని లఘు పరిశ్రమల ప్రత్యేక డైరెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి చెప్పారు.

కేంద్ర సహకార సంఘాధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారి ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

—...

అస్‌బెస్టాస్ ఫ్యాక్టరీ కార్మికుని మృతి

హైదరాబాద్, మే 29

సనత్ నగర్‌లోని అస్‌బెస్టాస్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు ఒకడు మీటింగ్ మెషిన్‌లో ఇరుక్కుని దుర్మరణానికి పాల్పడినాడు. ఈతని చేయి తల ఆ మెషిన్‌లో ఇరుక్కున్నాయి. ఈ కార్మికుని పేరుఅబ్దుల్ రహమాన్. అస్బెస్టస్ షీట్ల శుభ్రము చేస్తుండగా ఈ ప్రమాదము జరిగింది.

రాకపోకలు

రాష్ట్ర ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, జూన్ 2వ తేదీ సా. 4 గంటలకు బయలుదేరి మెదక్ వెళ్ళి అక్కడ పంచాయతీ సమితిని ప్రారంభించి అదేరోజు రాత్రి 11 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

దేశ భవిష్యత్తుకు పారిశ్రామికీకరణ అవసరం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అభిప్రాయం

నెల్లూరు, మే 29

దేశభవిష్యత్తు దృష్ట్యా పారిశ్రామికీకరణకు యెక్కువ ప్రాముఖ్యమిచ్చి దాని అభివృద్ధికి కృషిచేయవలసి వున్నదని దీనివల్ల నిరుద్యోగ సమస్యను తొలగించడానికి బాగా అవకాశమేర్పడగలదని కేంద్రగృహనిర్మాణాలు, సరఫరాశాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి యీనెల 24న తనను వెంకటాచలం పంచాయతీ సభ్యులు ఆ గ్రామంలో కలుసుకొన్న సమయంలో అన్నారు. (వెంకటాచలం నెల్లూరుకు 10 మైళ్ళదూరంలో వున్నది.)

పారిశ్రామికంగా ఇరుగుపొరుగు జిల్లాలతో పోల్చిచూచిన నెల్లూరు బాగా వెనుకబడి వుండటం విచారకరమని దీనిని సర్దుబాటు చేసుకొనుటకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెట్టుబడులతో ముందుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పడానికి పూనుకోవాలని కేంద్రమంత్రి సలహా యిచ్చారు.

వెంకటాచలం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. దశరథరామరెడ్డి కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి స్వాగతం చెప్పారు.

కామన్‌వెల్తు సాంకేతిక శిక్షణ వారోత్సవాలు

పాల్గొన భారతదేశ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 29

1961 సెప్టెంబరు 17 నుంచి జరిగే కామన్వెల్తు సాంకేతిక శిక్షణ వారోత్సవాలలో భారతదేశం కూడా పాల్గొంటుంది. అధికోత్పత్తి సాధించాలన్నా ఉద్యోగసదుపాయాలు పెరగాలన్నా, సాంకేతిక శిక్షణ పొందడం ఎంతఅవసరమో, ప్రజలకు విశదపరచడమే ఈ వారోత్సవాల ఉద్దేశం.

కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగాన్వేషకులు కల్పించే ఆయా మంత్రిత్వశాఖాలు, రాష్ట్ర ప్రభుత్వాలు యజమాని, కార్మికసంస్థలు, శిక్షణసంస్థలు ఈ ఉత్సవాలలో పాల్గొంటాయి.

ఉద్యోగ కల్పన, శిక్షణశాఖ డైరెక్టరు జనరలు శ్రీ ఎస్. ఏ. కాదిల్ అధ్యక్షతన ఏర్పాటైన సారథ్యసంఘం శనివారంనాడుసమావేశమై ఈవారోత్సవాలకు జరుగుతున్న సన్నాహాలను సమీక్షించింది. ఈ వారోత్సవాల సందర్భములో గోష్ఠులు, సాంస్కృతిక ప్రదర్శనాలు, ప్రదర్శనలు, ఫిల్ములు చూపించడము, పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను సందర్శించడము మొదలైన కార్యక్రమాలు యేర్పాటు శేయబడతాయి.

వృత్తిపనివారు తదితరుల శిక్షణకు వ్యవసాయం, వాణిజ్యం వంటి వృత్తులలో ప్రత్యేక శిక్షణకు సంబంధించిన అంశాలకు ఈ సందర్భములో ప్రాధాన్యము ఇవ్వబడుతుంది.

ప్రభుత్వ పాలిటెక్నిక్, విజయవాడ

హైద్రాబాద్, మే 29

ఉయ్యూరు పాలిటెక్నిక్ విజయవాడలోగల దాని శాశ్వత భవనాలలోనికి ఇప్పుడు మార్చబడినదని ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజల సమాచారార్థమై ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ప్రకటిస్తున్నారు. ఇకనుంచి ఇది ప్రభుత్వ పాలిటెక్నిక్, విజయవాడ అని పిలువబడుతుంది. 1961 జూన్ 1 వ తేదీ నుంచి ఇది విజయవాడలో పనిచేస్తుంది. కాబట్టి ఈ పాలిటెక్నిక్‌కు సంబంధించిన జాబులన్నింటినీ ఇప్పటి నుంచి "ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, విజయవాడ పడమట పోస్టు" అనే చిరునామాకు పంపవలెను.

కేంద్ర హిందీ డైరెక్టరేటు వారి కొత్త పత్రిక

న్యూఢిల్లీ, మే 29

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ శాఖాలుకు కేంద్ర హిందీ డైరెక్టరేటు వారు "భాష" అనే ఒక త్రైమాసిక పత్రికను ప్రచురించడానికి నిశ్చయించారు. దీని మొదటి సంచిక 1961 జూలైలో వెలువడుతుంది.

హిందీ భాష, వ్యాకరణం, నాట్య పరిభేదం మొదలైన వాటికి సంబంధించిన ప్రత్యేక లక్షణాలను ఈ పత్రికలో ముఖ్యంగా చర్చించడం జరుగుతుంది. హిందీ భాషను సంపన్నమొనర్చడానికి, ప్రచారం చేయడానికి కూడా ఇది కృషిచేస్తుంది.

అంతర్జాతీయ రోటరీ సంస్థల సమ్మేళనం

టోక్యోలో జపాన్ చక్రవర్తి చే ప్రారంభోత్సవం

టోక్యో, మే 29

అంతర్జాతీయ రోటరీ సంస్థల 52వ వార్షిక సమ్మేళనం భారీ ఎత్తున నిన్న యిక్కడ ప్రారంభమైనది. ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలలనుంచి 60 దేశాలకు చెందిన 20 వేల మంది రోటరీ ప్రతినిధులు హాజరైనారు. ఈ కార్యక్రమం ఆసియా దేశాలలో జరగటమిదే ప్రథమ పర్యాయము. యూరపు ఆసియా, ఆఫ్రికా ఉత్తర, దక్షిణ మధ్య అమెరికాలకు చెందిన ప్రతినిధులు యీ కారణముగా జపాన్ రాజధాని నగరానికి రావటం తటస్థించింది. ఈసమ్మేళనాన్ని (అధికారయుక్తంగా) నేడు జపాన్ చక్రవర్తి హిరోహిటో ప్రారంభించారు. ఈ సభలో పాల్గొన్న ప్రముఖులలో జపాన్ ప్రధాని, టోక్యో గవర్నర్ వున్నారు. స్థానిక రోటరీక్లబ్ అధ్యక్షులు రోటరీ ప్రతినిధులకు ఆహూతులకు స్వాగతము చెప్పారు.

సమ్మేళనము సందర్భములో నిన్న రాత్రి యేర్పాటుచేయబడ్డ సాంస్కృతిక ప్రదర్శనాలలో వివిధ నృత్య, సంగీత కార్యక్రమాలు, ఫిలింప్రదర్శనము చేరివున్నాయి.

ఈసదస్సు సందర్భంగా 5రోజులపాటు జరిగే సభలలోను గోష్ఠులలోను సమావేశాలలోను సంస్థ దృక్పథాన్ని గురించి దాని భవిష్యత్ కార్యక్రమం మొదలైన వాటిని గురించి వక్తల ప్రసంగాలు ప్రతినిధుల చర్చలు వుంటాయి. సమ్మేళనములో జరిగే ఉపన్యాసాలు, చర్చల విశేషాలను శ్రోతలు వినుటకు వీలుగా రేడియో ప్రసారపు యేర్పాట్లు చేయబడ్డాయి.

ఈ కార్యక్రమములో పాల్గొనుటకు వివిధదేశాలనుంచి వచ్చిన ప్రతినిధులు కొత్త స్నేహితులను సంపాదించుకొనుటకు అవకాశాలు కల్పించబడ్డాయని తెలుస్తున్నది.

1940 లో జపాన్‌లో 88 రోటరీ క్లబ్బులు వుండేవని, ఆనాడు 2 వేల మంది సభ్యులున్నారని, నేడు ఆ క్లబ్బుల సంఖ్య 4 వందలకు పెరిగిందని, అదేవిధముగాసభ్యుల సంఖ్య 17 వేలకు పెరిగిందని అంచనా వేయబడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ సంస్థలకు చెందిన సభ్యుల సంఖ్య యీవాడు 5,50,000 లకు వృద్ధి అయింది. ప్రపంచములోని 122 దేశాలలో 11 వేల రోటరీ క్లబ్బులు యిప్పుడు వున్నాయనిలు తెలుస్తున్నది.

కంపెనీ కార్యదర్శుల పరీక్షలు

న్యూఢిల్లీ, మే 29

కంపెనీ కార్యదర్శుల ప్రిలిమినరీ ఇంటర్మీడియేట్ పరీక్షలు వచ్చేసారి 1961 అక్టోబరులో జరుగుతాయి. ఈ పరీక్షలకువెళ్ళగోరే అభ్యర్థులు కంపెనీ చట్టనిర్వహణ డిపార్టుమెంటుకు 1961 జూలై 31నగాని అంతకుముందోపుగాగాని దరఖాస్తులు అందజేయాలి. ఇదివరకు వలనే పరీక్షలు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, ఎర్నాకులం, హైద్రాబాదులలో జరుగుతాయి.

చట్టబద్ధంకాని పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన సలహా మండలి ఒకటి కంపెనీచట్ట నిర్వహణ శాఖ వారికి అయిా పరీక్షలను నిర్వహించడములో తోడ్పడుతుంది.

—...

హైద్రాబాదు డివిజన్‌లో జనన, మరణాలు

హైద్రాబాద్, మే 29

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క హైద్రాబాద్ డివిజన్‌లో 1961 మార్చిలో 882 మగ శిశువులు, 740 ఆడ శిశువులు జన్మించారు. ఈ కాలంలో 895 మంది పురుషులు, 246 మంది స్త్రీలు మరణించారు.

భారత